గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 • సంచిక 10 • జనవరి 2026 • వెల రూ.18/-

తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు

హార్దిక
ఆంగ్ల నూతన సంవత్సర,
సంక్రాంతి
శుభాకాంక్షలు

నూతన ఆరంభము

ప్రత్యేక సంచిక

Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops
Shop online at **www.ramrajcotton.in**

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

ఒక పనిని నమ్మకంతో మొదలుపెట్టి,
ఎట్టి పరిస్థితులలోనైనా అందులో పురోగమించి,
సంతోషాన్ని విజయాన్ని పొందేందుకు దిశానిర్దేశం చేసే

నూతన ఆరంభము

ప్రత్యేక సంచిక

అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గర్వంగా భావిస్తున్నాము.

గౌరవనీయులకు...

నమస్కారం.

'మంచి ప్రారంభమే సగం విజయం' అని చెబుతుంటారు. నాకు సంబంధించినంతవరకు నమ్మకముతో కూడిన ప్రారంభమే సగం విజయం. మీరు నూరు అడుగులు వేస్తేనే లక్ష్యాన్ని చేరుకోవచ్చనే పరిస్థితులు ఉండవచ్చు. అయితే, నమ్మకంతో మొదటి అడుగును వేయడానికి సిద్ధంగా ఉన్నట్లయితేనే, ఆ పయనానికి ఒక నూతన ఆరంభం లభిస్తుంది.

ఒక్కొక్క అడుగుతో వేయిసార్లు కదలినప్పుడు మాత్రమే వేయి అడుగుల పరుగుపందెంలో లక్ష్యాన్ని చేరుకునేందుకు కుదురుతుంది. మొదటి అడుగును వేయకుండా ఏదీ జరుగదు. చిన్న చిన్న విజయాలు ఒక పెద్ద విజయాన్ని బహుమతిగా అందిస్తుంటాయి. నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుండే ఒలెంపిక్ పోటీలలో పాల్గొనేందుకు, విజయాన్ని అందుకునేందుకు, ఒక క్రీడాకారుడు ప్రతి రోజూ తన శిక్షణను క్రమం తప్పకుండా పాటిస్తుండాలి.

ఒక పనిలో ప్రారంభమే ప్రత్యేకంగా ఉంటుంటుంది. భవిష్యత్ సాధనకు సంబంధించిన ఆరంభం ఎక్కడ నుంచి ఎలాగ ప్రారంభమవుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ గణించలేరు. ప్రపంచంలోని అన్ని విధాలైన సాధనలకు ఖచ్చితంగా ఒక ఆరంభం ఉంటుంది. తనకు ఎదురైన అవమానం తనకు మాత్రమే సంబంధించిన అవమానంగా భావించకుండా, తనవలె బాధింపులకు లోనైన వారందరికీ సంబంధించిన అవమానంగా భావించిన ఒకరు, ప్రపంచములో గొప్ప నాయకునిగా చరిత్రలో స్థానాన్ని పొందారు.

ఇంగ్లాండ్‌కు వెళ్లి చదువుకుని, వకీలుగా పైకెదిగి, దక్షిణాఫ్రికాలో విజయవంతంగా జీవితాన్ని కొనసాగించారు గాంధీ. కష్టించి సంపాయించిన డబ్బులతో రైలు టిక్కెట్‌ను కొనుక్కుని ప్రథమ తరగతి రైలుపెట్టెలో పయనించిన గాంధీని 'నీవంటి బానిసలకు మాతోపాటు కూర్చుని పయనించే అర్హత లేదు' అంటూ ఆయనను సగం దూరంలో ఒక రైల్వే ప్లాట్‌ఫాంపైకి నెట్టివేశాడు ఒక ఆంగ్లేయుడు.

ఆ సంఘటన తీవ్రమైన అవమానంలాగ గాంధీ మనస్సును బాధించింది. 'చక్కగా చదువుకుని, విజయవంతంగా వృత్తిని నిర్వహిస్తోన్న మనకే ఇటువంటి పరిస్థితి అయితే, భారత పౌరులకు ఎంతటి అవమానాలు ఎదురవుతున్నాయో?' అని ఆలోచించిన క్షణంలో గాంధీజీ నూతన పయనం ప్రారంభమయ్యింది.

అమెరికాలోని ఒక బస్సులో టిక్కెట్‌ను కొనుక్కుని పయనించసాగాడు ఒక బాలుడు. మార్గమధ్యంలో తెల్లజాతీయులు బస్సులో ఎక్కినప్పుడు, 'నువ్వు మాతోపాటు పయనించకూడదు' అని చెప్పి, అతడిని కిందికి దింపారు. 'ఏవిధంగా నేను ఈ తెల్లజాతీయులకంటే తక్కువ?' అంటూ కోపావేశాలకు లోనయ్యాడు ఆ బాలుడు.

'ఇది నాకు మాత్రమే జరిగిన అవమానమా? నాలాగ నల్లజాతీయులుగా పుట్టిన ఒక్కొక్కరిని ఈవిధంగానే మార్గమధ్యంలో దింపేస్తున్నారా? ఎందుకు ఈ వివక్షత? వాళ్ళకోసం మనం తప్పకుండా పోరాడాలి' అనుకుంటూ తనకు జరిగిన అవమానం ఇతరులకు జరుగరాదనే భావనతో మార్టిన్ లూథర్ కింగ్ ప్రారంభించిన నూతన విప్లవ పోరాటం, అటువంటి అవమానం వలననే ప్రారంభమయ్యింది.

కొత్త ఆరంభాన్ని అందించే తరుణం ఏది అనే విషయంలో శ్రద్ధాభక్తులతో ఉండాలి. రామ్‌రాజ్ కాటన్ సంస్థ యొక్క ఆరంభం కూడ ఇదే విధంగా రెండు విధాలైన అవమానాల నుంచే ప్రారంభమయ్యింది. ఒకటి, నాకు జరిగిన అవమానం. ఇంకొకటి, నేను మనసారా అభిమానిస్తూ, గౌరవించే చేనేత కార్మికులకు ఎదురైన అవమానం.

కఠోరశ్రమతో పంచెలను నేసి, తీసుకుని వచ్చి, వస్త్రదుకాణములో అందించి, కూలి కోసం రోజంతా దుకాణం ముందు వేచియుంటున్న నేత కార్మికులను చూసి, వేదనాభరితుడనైపోయాను. 'చక్కగా నేసి, వస్త్రాలను అందించిన పిదప, వాటిని తీసుకున్నవారు వెనువెంటనే డబ్బులను ఇచ్చినట్లయితే, వాళ్లు ఇంటికెళ్ళి మరలా పని చేసేందుకు కుదురుతుంది కదా! ఎందుకు అనవసరంగా వేచియుండాలి?' అనే ప్రశ్న నా మనస్సులో తరచుగా రేకెత్తుతూనే ఉండేది.

శ్రమకు తగిన కూలిని వెంటనే ఇచ్చినట్లయితే, ఆ చేనేత కార్మికులు వేరే దుకాణాలకు వెళ్ళి విచారణ జరిపి, ఒక పంచె ఎన్ని రూపాయలకు విక్రయించబడుతుందనే విషయాన్ని తెలుసుకుంటారనే అల్పవిషయం కోసం రోజంతా వారిని దుకాణానికి బయట వేచియుండేవిధంగా చేసారు. ఈ విషయాన్ని విన్న నేను, వేదనలో మునిగిపోయాను. మనం దరి మానసంరక్షణ కోసం వస్త్రాలను నేసి, అందిస్తోన్న చేనేత కార్మికులు చొక్కాని ధరించేందుకు కూడ డబ్బులు లేక అవస్థలు పడుతున్నవేళ, వారిని ఈవిధంగా ఎండలలో కూర్చునేవిధంగా చేయడం నా మనస్సును ఎంతగానో బాధించింది. ఎలాగైనా ఆ స్థితిని మార్చివేయాలనే తపన నా మనస్సులో మొదలైంది.

అదేవిధంగా, స్నేహితులతోపాటు ఒక ఐదునక్షత్రాల హోటల్‌కు వెళ్ళినప్పుడు, నేను పంచెను ధరించాననే ఒకే ఒక కారణం వలన, నన్ను లోపలకు అనుమతించలేదు. 'నేను మన పారంపర్య వస్త్రాన్నే ధరిస్తాను'అని చెప్పినప్పటికీ, వారు నా మాటలను పట్టించుకోలేదు. తత్ఫలితంగా నాలో ధార్మికమైన కోపం తలెత్తింది. ఇటువంటి ఐదు నక్షత్రాల హోటళ్ళలోనే నన్ను చూడగానే వారు లేచి నిలబడి, 'రండి... రండి...స్వాగతం!'అంటూ నన్ను ఆహ్వానించేవిధంగా చేయాలని నా మనస్సులో గట్టిగా నిర్ణయించుకున్నాను.

'ఇతర దేశాలలో కూడ మన పారంపర్య వస్త్రాలకు తగిన గౌరవ మర్యాదలు ఉన్నాయి. అయితే మన దేశంలో తగిన గౌరవం లేకుండా పోయిందే?'అనే అపనమ్మకాన్ని దూరంగా నెట్టివేసి, 'పంచె ధరించిన మనిషిని గౌరవనీయులుగా భావించే స్థితిని రూపొందించాలి'అనే దృఢ చిత్తంతో నిరంతర కృషిని మొదలుపెట్టాను.

రామ్‌రాజ్ కాటన్ సంస్థ యొక్క పునాదికి బలమైన ఆరంభం, ఈ రెండు సంభవాలే. ఒక భవనాన్ని నిర్మిస్తున్నప్పుడు, ప్రప్రథమంగా బలమైన పునాదిని వేసినట్లుగా, ఒక పనికి చెందిన ప్రారంభం ఉండాలి. సరైన పునాది లేని భవనం దృఢంగా ఉండదు. నమ్మకమైన ఆరంభం లేని పని కూడ విజయాన్ని అందివ్వదనేది నిజం.

సాధారణంగా మనుషులకు ఒక పనిని ప్రారంభించేందుకు సందిగ్ధత, ఆందోళన అధికంగా ఉంటుంటాయి. 'ఇది విజయవంతంగా లభిస్తుందా?'అనే సందేహంతోనే ఉంటుంటారు. అందువల్లనే తగిన సమయంలో ప్రారంభించకుండా, సందిగ్ధతతో ఆలస్యంచేస్తూ, ముఖ్యమైన తరుణాలను కోల్పోతుంటారు. ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త ప్లాటో 'లేనిపోని వంకలు చెప్పకుండా ప్రప్రథమంగా ఒక పనిని ప్రారంభించాలి'అని నొక్కి చెప్పాడు.

ఈతను నేర్చుకోవాలని తీర్మానించుకున్నట్లయితే, ప్రాథమిక రక్షణ ఏర్పాట్లతో నీటిలో దూకాలి. నడవాలని ఆశిస్తుండే ఒక చిన్నారి, తనకు నడవడం కుదరదనో, తను ఇంతకుముందు నడవనే లేదని భావిస్తూ ఆందోళన చెందడం లేదు. తన మొదటి అడుగును ఆత్మవిశ్వాసంతో ముందుకు పెడుతుంటుంది. క్రింద పడినప్పటికీ, ఆసక్తితో పైకి లేస్తూ మరొక ప్రయత్నాన్ని చేస్తుంటుంది.

ప్రారంభించే పనిలో కొన్ని చిన్న చిన్న ఆటంకాలు, పరాజయాలు ఎదురుపడవచ్చు. అవన్నీ మనం అందుకోబోతోన్న ఘనవిజయాల యొక్క గుర్తింపులు. ఈ నూతన సంవత్సరములో దృఢవిశ్వాసముతో నూతన ప్రయత్నాలను ప్రారంభించుదాం.

గౌరవనీయులైన మా వాడకందారులకు, ప్రక్కబలంగా ఉంటోన్న ఆత్మీయులైన చేనేత కార్మికులకు, అభివందనీయులైన వస్త్రవ్యాపారులకు, మాతో కలసి కృషి చేస్తోన్న ప్రియమైన ఉద్యోగులకు, ప్రీతిపాత్రులైన కార్మికులకు 'తేటతెలుపు'పాఠకులైన మీ అందరికీ ఆంగ్ల నూతన సంవత్సరం మరియు శుభకరమైన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.

గురుకృప

సర్వేజనా సుఖినోభవంతు!

కె.ఆర్. నాగరాజన్

The Culturepreneur **వ్యవస్థాపకులు – రామ్‌రాజ్ కాటన్**

నూతన ఆరంభము లభిస్తుంది!

ఒక పెద్ద సంస్థలో సీనియర్ మేనేజర్‌గా విధులను నిర్వహిస్తున్నాడు మహేష్. వందలకొలది ఉద్యోగుల నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా పనులను చేయించే పదవిలో ఉన్నప్పటికీ, అతను కోపగించుకున్న సందర్భాన్ని ఆ కార్యాలయంలో ఏ ఒక్కరూ చూడలేదు. ఎంతటి క్లిష్టపరిస్థితులలోనైనా భావోద్వేగాలతో మాటలను కురిపించలేదు. యజమాని ముందు వ్యక్తీకరించే అదే అణకువను కార్యాలయములో ఒక సాధారణ ఉద్యోగి ముందు కూడ వ్యక్తీకరిస్తుంటాడు. అదేవిధంగా ఇతరులతో పనులను చేయించడములో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకుంటుంటాడు. ఆయనపట్ల అందరికీ గౌరవమర్యాదలు అమితంగా ఉండటం వలన తను ఏ పనిని చెప్పినప్పటికీ వెంటనే చేసి ముగిస్తుంటారు.

ఆయన పదవీ విరమణ సమయంలో, ఉద్యోగులందరూ కన్నీటి పర్యంతమైపోతూ, ఆయనకు కరచాలనాలు చేస్తూ సాగనంపారు. ఆయనను యజమాని పిలిచి, ''మీకు కోపమే రాదా? మీవల్ల ఇన్ని సంవత్సరాలపాటు ఏమాత్రం కోపగించుకోకుండా ప్రశాంతముగా పనులను చేయించేందుకు ఎలా కుదిరింది?!''అని ప్రశ్నించాడు. అందుకు మహేష్ చెప్పిన జవాబు, అందరికీ ఒక పాఠం వంటిది.

''మా నాన్నగారు ఒక సంస్థలో పర్యవేక్షకునిగా (సూపర్‌వైజర్) పని చేశారు. ఎప్పుడైనా బయటకు వెళ్ళినప్పుడు, మా నాన్నగారికి ఇతరులు అందించే గౌరవమర్యాదలను చూసి, మా నాన్నగారు శక్తిమంతులు అనే భావన నా మనస్సులో బలపడింది. ఆయనను నా రోల్‌మోడల్‌గా భావించుకున్నాను.

ఒకరోజు కళాశాల త్వరగా ముగియడంతో, నాన్నగారిని చూడాలనుకుని, ఆయనకు తెలియకుండా ఆయన కార్యాలయానికి వెళ్ళాను. లోపలకు వెళ్ళగానే అక్కడ చూసిన దృశ్యం నన్ను కృంగిపోయేవిధముగా చేసింది. సంస్థ యజమాని, మా నాన్నగారిని పెద్ద గొంతుతో తిడుతున్నాడు. కార్యాలయంలోని ఉద్యోగులు అందరిముందు ఆ సంభవం జరిగింది. నాన్నగారు తలవంచుకుని నిలబడివున్నారు. యజమాని ఆయన గదికి వెళ్ళగానే, నాన్నగారి కళ్ళనిండా కన్నీరు. గొప్ప శక్తిమంతులు అని నేను భావించిన మా నాన్నగారు ఏడుస్తున్నారు. ఓదార్చేందుకు ఏ ఒక్కరూ లేకపోవడంతో, ఆయన వేదనను చూసిన నేను తట్టుకోలేకపోయాను. ఆ పరిస్థితులలో ఆయన నన్ను చూస్తే, మరింతగా వేదనాభరితులైపోతారని ఆయన కంట్లో పడకుండా మెల్లగా ఇంటికి చేరుకున్నాను.

ఆరోజు నేను ఒక నిర్ణయాన్ని తీసుకున్నాను. 'భవిష్యత్తులో నేను ఏ ఉద్యోగంలో చేరినప్పటికీ, సొంతగా పరిశ్రమను లేక వ్యాపారాన్ని చేసినప్పటికీ, ఆ యజమాని చేసినట్లుగా నేను ఎట్టి పరిస్థితులలో చేయకూడదు'అనేదే ఆ నిర్ణయం. ఎందుకంటే, అందరు ఉద్యోగులకు

కొడుకులు - కూతుళ్ళు ఉంటారు కదా! తమ తండ్రి ఒక బలవంతుడనే నమ్మకం వారి మనస్సుల్లో ఉంటుంటుంది కదా? వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. అందుకే నేను ఆవిధంగా ఉండగలిగాను''అని వివరించాడు మహేష్.

ఏ నిర్ణయం నుంచైనా, ఎలాంటి తీర్మానం నుంచైనా ఒక నూతన ఆరంభం పుడుతోంది. ఒక నూతన వ్యక్తిలాగ మారిపోయి, కొత్త జీవితాన్ని ఆరంభించేందుకు మీరు కొన్ని మార్పులకు సిద్ధంగా ఉండాలి. అవి :

- మీకు ఏమి కావాలనే విషయాన్ని ముందుగా తీర్మానించుకోండి. జీవితంలో, ఉద్యోగంలో, పరిశ్రమలో, వ్యాపారంలో మార్పు కోసం కొత్తగా ఒక పనిని చేయవచ్చు. లేకపోతే వేరేదారిలేక నూతన ఆరంభంలోనికి మీరు నెట్టివేయబడివుండవచ్చు. పరిస్థితులు ఏ విధంగా ఉన్నప్పటికీ, ఈ ఆరంభం ద్వారా మనం ఏవిధంగా మారాలనుకుంటున్నామనే విషయాన్ని తీర్మానించుకోవాలి. అందుకోసం ముందుగా ఏమి చేస్తే తగిన సాయం లభిస్తుందనే విషయాన్ని కనిపెట్టాలి. సరైన లక్ష్యాలతో దేనిని ప్రారంభించినప్పటికీ, ఆత్మవిశ్వాసముతో ముందుకు సాగుతుండాలి.
- మీరు చేసే పనికి సంబంధించిన ఫలితాలు ఏవిధంగా ఉంటాయనే విషయాన్ని అంచనా వేయండి. లాభనష్టాలను లెక్కించండి. ఈ పని ద్వారా మనం అందుకోబోతున్నది అధికమా లేక కోల్పోయేది అధికమా అనే విషయాన్ని అంచనా వేయండి. ఎదురుచూడని విధంగా నష్టాలు ఎదురైనట్లయితే, ఏవిధంగా సంభాలించాలనే విషయాన్ని కూడ ఊహించండి.
- జీవితాన్ని కొత్తగా ప్రారంభించడం సులభం అయినట్లయితే, అందరూ ప్రతిరోజూ దానినే చేస్తుంటారు. అందులో పలువిధాలైన అడ్డంకులను దాటవలసి వస్తుంటుంది. జీవితంలో ఎదురవుతుండే ఎదురుచూడని మార్పులకు అలవాటుపడిపోతుండాలి. అడ్డంకులను ఏవిధంగా సంభాలించడం, జీవితంలోని మార్పులకు మనం సంసిద్ధంగా ఉన్నామా అనే విషయాలను ఆలోచించి చూడండి. ఆ తదనంతరం తగిన నిర్ణయాలను తీసుకోండి. లేకపోతే మన మానసిక పరమైన అడ్డంకులను దాటేందుకే మనవల్ల కుదరదు.
- ఎటువంటి పథక రచన లేకుండా ఏ ఒక్క పనిని చేసేందుకు కుదరదు. ఏ యే పనులను చేయబోతున్నాము, ఆ యా పనులను ఏవిధంగా చేయబోతున్నాము, అందుకు ఏమేమి అవసరమవుతుంటాయి, ఎవరెవరు సాయపడుతుంటారు, ఇందుకోసం మన జీవితములో ఎటువంటి మార్పులను చేపట్టాలి అంటూ ఒక్కొక్క విషయానికి సంబంధించి పథక రచన చేయండి. ఎదురుచూడని విధంగా అడ్డంకులు ఎదురైనట్లయితే, ఏ యే విషయాలను మార్చేయవలసివుంటుందనే విషయాన్ని గురించి ముందుగానే పథక రచన చేయండి. ఎటువంటి పరిస్థితులలో తడబాటు ఉండదు.
- ఇన్నిరోజులపాటు మీరు ఏవిధంగా ఉన్నారో, అదేవిధంగా ఉంటూ కొత్తగా ఎటువంటి సాధన చేసేందుకు కుదరదు. జీవితంలో తలక్రిందులవుతుండే మార్పులకు సిద్ధంగా ఉండండి. నూతనంగా పుష్పించిన ఒక పువ్వులాగ, మీకు సంబంధించిన ఒక్కొక్కరోజు నూతనోత్సాహంతో ఉండాలి. ఏ పనినైనా ఆశావహమైన దృక్పథంతో చేయాలి. చేసే పని ఏదైనప్పటికీ, దానిపట్ల సంపూర్ణ నమ్మకాన్ని కలిగివుంటుండాలి.
- మీ యొక్క దృష్టి మీపైనే ఉంటుండాలి. ఎదుటివారి దగ్గర ఏమేమి ఉన్నాయి, వారు ఎటువంటి సాధనలను చేస్తున్నారనే విషయాలను పరిశీలించి, 'మనం అంతటి అర్హత గలవారమా?'అని భావిస్తే ఆత్మవిశ్వాసం బ్రద్దలైపోతుంటుంది. మీ యొక్క శక్తియుక్తులతో ఏ పనిని అత్యుత్తమంగా చేసేందుకు కుదురుతుందో, దానిని చేయండి. మీ ప్రతిభకు తగిన విజయం ఖచ్చితంగా లభిస్తుంది.
- కొత్తగా ఒక విషయాన్ని ప్రారంభించేందుకు, చేసేందుకు ఎట్టి పరిస్థితులలో భయపడవద్దు. దేనిని ప్రారంభించినప్పటికీ, సంతోషానందాలతో చేయండి. మంచి ఫలితాలకోసం సహనంతో వేచియుండండి. మీ పరిస్థితులను అర్థం చేసుకోకుండా ఇతరులు చేస్తుండే విమర్శలను పట్టించుకోవద్దు. ఖచ్చితంగా విజయం తథ్యం. ●

దేనిని ప్రారంభిస్తున్నాము?

ఏటవాలు కొండమార్గంలో ఒక బండరాయిని కొంతమేరకు పైకి నెట్టుకుంటూ తీసుకెళ్ళినప్పటికీ, కాసేపట్లో అది క్రిందికి జారిపడుతూ, మరలా కొండ అడుగుభాగానికి చేరుకుంటుంది. మరలా దానిని అదేవిధంగా పైకి నెట్టుకుని వెళ్ళినప్పటికీ, అదే పరిస్థితి. వరుసగా ఆ ప్రయత్నాన్ని చేయడం ఒక వృథాప్రయాస. పలువురు ఒకే పనిని, మాటిమాటికి ప్రారంభిస్తూ ఇదేవిధంగా ఓడిపోతుంటారు.

ఒక సంస్థ ఎదురుచూడనివిధంగా నష్టాలలో మునిగిపోవడంతో, అక్కడ పని చేస్తోన్న ఇద్దరిని ఉద్యోగాలనుంచి తొలగించింది ఆ సంస్థ. మొదటి ఉద్యోగి శోకతప్త హృదయంతో వచ్చి, కుర్చీలో కూర్చుని, 'మరలా ఉద్యోగాన్ని వెదుక్కోవలసిన కష్టం ఎదురయ్యిందే?' అని గొణుక్కోసాగాడు. రెండవ ఉద్యోగి తన కుర్చీలో కూర్చుని, చకచక దేనినో సిద్ధం చేయడాన్ని మొదలుపెట్టాడు. ఆ దృశ్యాన్ని చూసిన మొదటి ఉద్యోగి, ''ఇటువంటి కష్ట సమయంలో కూడ పని చేస్తున్నావా?''అని ప్రశ్నించగా, ''లేదు, నా బయోడేటాను సిద్ధం చేసుకుంటున్నాను. దీనికంటే మంచి ఉద్యోగాన్ని పొందేందుకు తగిన అవకాశం నాకు వచ్చిందని అనుకుంటున్నాను. మరలా ఇంకొక నూతన ఆరంభం''అంటూ బదులిచ్చాడు. దేనిని ప్రారంభిస్తున్నామనేదే ముఖ్యాతిముఖ్యం.

మార్పు మరియు ఆరంభం!

ఒకరు తన పనులన్నింటినీ తలక్రిందులుగా మార్చినప్పుడే, అతను కొత్తగా దేనినైనా ప్రారంభించేందుకు కుదురుతుందని కొంతమంది చెబుతుంటారు. అయితే, ఒకరు తన సహజ లక్షణాలు అన్నింటినీ వదిలేసి కొత్తగా మారేందుకు ఏమాత్రం కుదరదు. ఒక గొంగళిపురుగు సీతాకోకచిలుక లాగ మారుతోన్నవిధంగా, ప్రస్తుతం ఉన్న స్థితికంటే గొప్ప వ్యక్తిగా పురోగతిని సాధించడం సుసాధ్యమే. ఆ పురోగతి అతనికి నూతన ప్రారంభానికి తగిన నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంటుంది.

కొత్త ప్రారంభానికి చెందిన ప్రయత్నంలో ఉన్నప్పుడు, కొన్ని విషయాలను మరువరాదు. మీ యొక్క బలహీనతలను అవగతం చేసుకోండి. వాటిని వెనువెంటనే మీరు మార్చివేయలేకపోవచ్చు. అయితే, మీ యొక్క కార్యనిర్వహణకు అవి అడ్డుపడకుండా చూసుకోండి. మీ బలం ఏమిటి అనే విషయాన్ని గ్రహించి, అందుకు తగిన విధముగా కార్యనిర్వహణ చేయండి. మీ యొక్క లక్ష్యం, ఆసక్తి, ప్రతిభా పాటవాలను గురించి స్పష్టతను ఏర్పరుచుకుని, అప్పటి నుంచి నిరంతర కృషిని ఆరంభించండి.

వర్తమానకాలంలో సంతోషం!

ముగ్గురు వ్యక్తులు ఒక పాడుబడిన చెక్కవంతెనపై నడుచుకుంటూ వెళ్తున్నారు. అకస్మాత్తుగా వేగాతివేగంగా వీచిన గాలి వలన వంతెన అటు ఇటు ఆడుతుండగా, ఆ వంతెనకు ఒక ప్రక్కన నడుస్తోన్న మనిషి వేదనాభరితుడైపోయాడు. ఈవిధముగా చస్తూ బ్రతకడం కంటే, క్రింద ప్రవహిస్తోన్న నదిలోకి దూకుదామని అతను భావించాడు. భద్రతాభావంతో వంతెనకు మధ్యలో నడుస్తోన్న రెండవ వ్యక్తి, వంతెన విరిగిపోయి క్రింద పడిపోతామేమోననే భయంతో వెళ్ళసాగాడు. మూడవవ్యక్తి, వంతెనకు ఇంకొక ప్రక్కన నడుస్తూ ఆ నది సొబగులను చూస్తూ ఆనందించసాగాడు.

వీరిలో మొదటి వ్యక్తి గడిచిపోయినకాలములో జీవిస్తున్నాడు. జీవితంలో ఎదురైన చేదు అనుభవాలే అతని మనస్సులో నిలిచిపోతుంటాయి. రెండవవ్యక్తి, భవిష్యత్తును గురించి కలత చెందుతున్నాడు. అన్ని సమయాలలో అతను భయంలోనే మునిగిపోతుంటాడు. మూడవ వ్యక్తే, వర్తమాన కాలములో జీవిస్తున్నాడు. గడిచిపోయిన ఏ ఒక్క విషయాన్ని గురించి, రాబోయేదానిని గురించి ఆలోచించకుండా ఈ క్షణంలో సంతోషాన్ని ఆస్వాదిస్తూ, దేనినైనా ప్రారంభించాలని అతను భావిస్తున్నాడు.

ఆరంభం తప్పనిసరి!

వర్జిన్ అట్లాంటిక్ సంస్థ అధ్యక్షుడు రిచర్డ్ బ్రాన్‌సన్. దాదాపు 400 సంస్థలకు అధిపతి. అయితే ఆయన ప్రారంభ కాలం ఏమంతగా ప్రకాశవంతమైనది కాదు. పాఠశాలలో ఏమంత చక్కగా చదవలేకపోతుండేవాడు. 16 యేళ్ళ ప్రాయములో చదువును నిలిపివేసిన తను, మొట్టమొదటగా చెట్లు పెంచే పనులను మొదలుపెట్టాడు. తదనంతరం విద్యార్థుల కోసం ఒక పత్రికను ప్రారంభించాడు. దానికోసమే వాణిజ్య ప్రకటనల సంస్థను ప్రారంభించాడు. ఆ తదనంతరం ఒక సంగీత సంస్థను మొదలుపెట్టాడు. యువత కోసం పలు విధాలైన వ్యాపారాలను ప్రారంభించాడు. ఈవిధంగా అతని యొక్క ప్రయత్నాలు కొనసాగాయి.

ఒక్కొక్క మెట్టుగా బ్యాంకు, విమానయాన సంస్థ, ట్రావెల్ ఏజెన్సీ, వైద్యసేవ, మొబైల్ సేవ అంటూ అన్ని రంగాలలో పలు సంస్థలను ప్రారంభించాడు. అతను ఒక అత్యుత్తమ విద్యార్థో లేక అత్యుత్తమ పారిశ్రామికవేత్తో కాదు. అయినప్పటికీ ఆయన ఏవిధంగా జయించగలిగాడు?

అయితే, ఆయన దేనినైనా అత్యుత్తమంగా ప్రారంభించడాన్ని తెలిసిన వ్యక్తి. ఊరకనే పథక రచన చేయకుండా, వాటిని వెనువెంటనే కార్యరూపంలోకి మార్చిన వ్యక్తి. జీవితములో ఎటువంటి కలను కనినప్పటికీ, వెనువెంటనే దానిని కార్యరూపంలోకి తీసుకొస్తుంటాడు. తగినవిధముగా కార్య నిర్వహణ చేయకుండా ఏ ఒక్క విషయమూ మారదు.

ప్రారంభమూ నిరంతర ప్రయత్నమూ!

అటవీమార్గంలో నడుస్తోన్న గురువు, ఒక జలపాతం ప్రక్కనున్న ఒక రాయిని చూసి అలాగే నిలబడిపోయాడు. ఆ రాయి శిల్పంలాగ చెక్కినట్లుగా ఉంది. ఆశ్చర్యంతో దాని వైపు చూస్తూనేవున్నాడు. తన శిష్యులను దగ్గరకు పిలిచి, దానిని చూపించాడు. శిష్యులకు ఏమీ అర్థం కాలేదు. ''ఏమిటి గురువుగారూ?''అని అడిగారు.

''ఆ రాయిపై పడుతోన్న నీటి బిందువుల్ని చూడండి'' అని చెప్పాడు. ఆ రాయిపై ఒక్కొక్క నీటిబొట్టు పడుతూనే వున్నాయి. అవి ఏమంత వేగంగా కూడ పడటం లేదు. ''ఇది మనకు రెండు పాఠాలను చెబుతోంది తెలుసా?'' అని చెప్పాడు గురువు.

శిష్యులకు ఏమీ అర్థం కాలేదు.

''దీనిపై ఎంతోకాలం నుంచి పడుతోన్న ఒక్కొక్క నీటి బొట్టు, రాయిని రుద్దుతూ, దానిని శిల్పంలాగ మార్చి వేశాయి. ఒక చిన్న ప్రయత్నంలాగ అనిపించినప్పటికీ, దానిని ప్రారంభించి, అలసటగా భావించకుండా, నిరంతర కృషి చేసినట్లయితే విజయం తథ్యం. దీనిని ఇంకొక విధంగా చూడండి... కఠినమైన ఈ రాయి, ఒక్కొక్క నీటి బిందువుల యొక్క రాపిడి వలన బలహీనమైపోయింది. బలవంతులైన వ్యక్తులే చిన్న చిన్న బలహీనతలతో ఉన్నట్లయితే ఓడిపోతుంటారు. ఈ రెండు పాఠాలు జీవితంలో అత్యంతావశ్యకం''అంటూ జీవిత పాఠాన్ని వివరించాడు గురువు. ఇప్పుడు శిష్యులకు గురువు యొక్క బోధన అవగతమయ్యింది.

ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ మీరు దేనిని చేసినప్పటికీ, అందులో రెండు ఆరంభాలు ఉన్నాయి. దానిని చక్కగా అవగతం చేసుకున్నవారే జీవితంలో పురోగమిస్తుంటారు. మొదటి ఆరంభం అనేది, మీరు పనిని చేయడాన్ని మొదలుపెట్టిన కాలం. చదువును ముగించిన పిదప వ్యాపారం లేక ఉద్యోగం చేయడాన్ని ప్రారంభించినప్పుడు అందులో పెద్దగా ఎటువంటి ఫలితాలు లభించవు. ఎంతగా కష్టపడి కృషి చేసినప్పటికీ, పరిశ్రమలో లభించే లాభం తక్కువగానే ఉంటుంటుంది. ఉద్యోగంలో మనం చేసే కృషికి, అందుకునే జీతానికి సంబంధమే ఉండదు. ఈవిధమైన విషయాలు మీ యొక్క కార్యనిర్వహణను ఇబ్బంది పెడుతుంటాయి.

అయితే, ఈ విషయమై విరక్తి చెందకూడదు. మీరు వ్యాపారం లేక పరిశ్రమను చేస్తున్నట్లయితే, దానిని మీకు సంబంధించిన శిక్షణ కాలంగా భావించండి. పరిశ్రమలో నైపుణ్యతను, మనుషుల మనోభావాలు మొదలైనవాటిని చూసి నేర్చుకుంటుంటారు. ఇది ఒక విధముగా చెప్పాలంటే, అనుభవాన్ని పొందడం. ఉద్యోగంలో జీతం తక్కువగా ఉన్నప్పటికీ, సంస్థ మీ దగ్గర శిక్షణకోసం ఫీజును తీసుకుంటున్నట్లుగా భావించండి. ఈవిధమైన ఆశావహ భావనలతో వేదన మీ చెంతకు రాదు.

సహనంతో వేచియున్నట్లయితే, కొన్ని సంవత్సరాలలో కృషికి తగిన ఆదాయమో, జీతమో లభిస్తుంటుంది. అప్పటివరకు కృషి కోసం, జీతం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ లభించలేదని వేదనపడినవారు, ప్రస్తుతం తమ కృషికి తగిన ఫలితాన్ని అందుకుంటుంటారు. ఆ దశలో పలువురు తృప్తి చెందుతుంటారు. 'ఇది చాలు'అనుకుంటూ ఉండిపోతుంటారు. కాలక్షేపం, విశ్రాంతి అంటూ కాలాన్ని గడుపుతుంటారు.

అయితే, అదే ఆ తదనంతర పురోగమన పయనాన్ని మొదలుపెట్టవలసిన కాలం. భూమి నుంచి బయలుదేరి పైకి వచ్చేశాము అనుకుంటూ ఒక రాకెట్ తృప్తి చెందినట్లయితే, అది అంతరిక్షంలోకి వెళ్ళేందుకు కుదరదు. ఒక్కొక్క దశలో అది తన యొక్క వేగాన్ని అధికం చేస్తుంటుంది. ఖాళీయైన ఇంధనట్యాంకులను వదిలేసి, అది మరింతగా పైపైకి దూసుకెళుతుంటుంది. అందువల్లనే భూమ్యాకర్షణ శక్తిని దాటుకుని, అంతరిక్షానికి వెళ్ళి సాధన చేస్తోంది. ఆవిధంగానే రెండవ ఆరంభాన్ని మీరు చేయాలి.

తోపుడుబండిలో ఐస్‌క్రీమ్‌లను అమ్ముతుండే ఒకతను, తదనంతర కాలంలో సొంతగా ఐస్‌క్రీమ్‌లను తయారుచేయడం మొదలుపెట్టి, తనకంటూ ఒక బ్రాండ్‌ను రూపొందించుకున్న చరిత్ర కూడ ఉంది. భవన నిర్మాణ కార్మికునిగానున్న ఒకతను, తన రంగంలో అభివృద్ధి చెంది, భవన నిర్మాణ సంస్థను ప్రారంభించిన సంభవాలు ఉన్నాయి. ఒక సంస్థలో సాధారణ గుమాస్తాలాగ ఉద్యోగంలో చేరిన ఒకతను, తన ప్రతిభాపాటవాలతో కార్యనిర్వాహకుని స్థాయికి ఎదిగిన చరిత్రలు ఉన్నాయి. సమస్యలను ఎదుర్కొన్న ప్రారంభకాలంలో అనుభవాలను సేకరించిన సదరు వ్యక్తులు, తమ అనుభవసారాన్ని తమ రంగంలో పూర్తిగా ఉపయోగిస్తుంటారు. ఆ రెండవ ఆరంభంలో వారు తక్కువగా శ్రమిస్తుంటారు, ఎక్కువగా సంపాయిస్తుంటారు. మొదటి ఆరంభంలో వారు చేసిన కృషికి లభిస్తోన్న ఫలితం ఇది.

ఒకరు, తన 20 యేళ్ళ ప్రాయంలో చేసిన అదే పనిని 60 యేళ్ళ ప్రాయంలో కూడ అదేవిధంగా చేస్తూ, తన జీవితంలో ఎటువంటి పురోగతి లేకుండా ఉన్నట్లయితే, ఆయన తనకోసమైన రెండవ ప్రారంభాన్ని చేయలేదని అర్థం. జీవితంలో రెండు ఆరంభాలు ముఖ్యాతి ముఖ్యం. దేనిని కూడ అలక్ష్యం చేయరాదు. ●

రెండు ఆరంభాలు!

ఆసక్తి తగ్గిపోతోందా?

చాలామందికి ఈవిధంగా ఒక అలవాటు ఉంటుంటుంది. ఒక పనిని ప్రారంభించడానికి ముందు, వారిలో అలవి కానంత ఉత్సాహం ఉంటుంటుంది. మొదటిరోజులోనున్న ఆ ఉత్సాహం, రోజులు గడిచేకొలదీ తగ్గిపోతుంటుంది. ఆసక్తి తగ్గి పోతున్నప్పుడు, సహజంగా ఆ పనిని మనఃస్ఫూర్తిగా చేసేందుకు కుదరదు. తత్ఫలితంగా అది ఎదురుచూసిన ఫలితాలను అందిం చదు. ఒక దశలో 'ఎలాగైనాసరే, దీనిని ముగిస్తే చాలు' అనే భావ నను కలిగివుంటుంటారు.

ఈవిధంగా ఏదో చేశామన్నట్లుగా పనులను ముగిస్తుంటారు పలువురు. ఒక పాఠాన్ని ఆసక్తితో చదవడాన్ని మొదలుపెట్టిన ఒక విద్యార్థి, రెండవ పుటను చదవడం మొదలుపెట్టినప్పుడు తిక మక పడుతుంటాడు. ఉదయాన్నే ఒక పనిని ఆసక్తితో చేయడం మొదలుపెట్టిన ఒక కార్మికుడు, 11 గంటలకు పిదప ఒక కప్పు తేనీరు త్రాగి వచ్చిన తదనంతరము చురుకుదనాన్ని కోల్పోయి, ఏదో చేస్తున్నట్లుగా చేస్తుంటాడు. అయితే అప్పుడు అతను చేస్తోన్న పనిపట్ల అనాసక్తంగా ఉంటుంటాడు. ఒక దుకాణంలో ఉదయాన్నే చురుకుదనముతో పది నిముషాలకు నలుగురైదుగురు వాడకందారులకు వస్తువులను అందిస్తుండే ఒక వ్యక్తి, కాలం గడిచేకొలదీ మందగమనంతో ఆ యా పనులను చేస్తుంటాడు. తత్ఫలితంగా అక్కడ వేచియుండే వాడకందారులు విరక్తిభావనలతో ఉంటుంటారు.

ఇటువంటివ్యక్తులను 'అనాసక్తిపరులు' అని అంటుంటారు. ఎందుకు వీరు ఇలా మారిపోతున్నారు? అందుకు పలు కారణా లున్నాయి. ఒక పనిని ఇష్టపడకుండా, వేరే దారిలేక చేయవలసి వుండటం మొదటి కారణం. ఒకేవిధమైన పనిని చేసి చేసి, అలసట చెందడం ఇంకొక కారణం. ఒక పనిని చేస్తున్నప్పుడు, ఇంకొక పనిపట్ల ఆసక్తిని పెంచుకోవడం మూడవ కారణం. ఈ విధమైన కారణాలు వారి దృష్టిని మార్చేస్తుంటాయి.

మీరు లేక మీకు తెలిసిన వ్యక్తులు, ఎవరైనప్పటికీ కొత్తగా ప్రారం భించిన ఒక పనిని అదేవిధమైన ఉత్సాహం, ఆసక్తి తగ్గిపోకుండా చేసేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి :

- మీరు చేసే పని ఏదైనప్పటికీ, దానిని చక్కగా అవగతం చేసుకోండి. ఒక విద్యార్థి, ఒక పాఠాన్ని చదువుతున్నప్పుడు, 'పరీక్షలో మంచి మార్కులను పొందకపోయినట్లయితే ఇంట్లో తిడతారు' అని భావిస్తూ చదువుతున్నట్లయితే, తనకు చదువు పట్ల ఆసక్తి ఏర్పడదు. 'ఈ పరీక్షలో మంచి మార్కులను సాధించి, మంచి కళాశాలలో చేరి తేనే, నాకు మంచి ఉద్యోగమే దొరుకుతుంది. మంచి భవిష్యత్తు ఉంటుంది' అనే భావనతో ఆ చదువును కొనసాగించాలి. ఈవిధంగా ఒక్కొక్క పనిని నిజమైన కారణముతో అవగతం చేసుకున్నట్లయితే, దానిని చేసేందుకు ఇష్టపడటం జరుగుతుంటుంది.
- ఒకేవిధమైన పనిని మాటిమాటికీ చేస్తుండమనేది కొంత మందికి విరక్తిని కలిగిస్తుంటుంది. ఒక డ్రైవర్, ఒక బస్సును ఒకే రహదారిలో పదవీ విరమణ వరకు నడుపుతూనేవుంటాడు. అయితే ఒక్కొక్కరోజూ వస్తుండే కొత్త ప్రయాణీకులతో సంభాషించడం ద్వారా తను వినూత్న అనుభవాలను పొందుతూ, జీవితాన్ని ఉత్సాహవంత ముగా మార్చేసుకోవడం జరుగుతుంటుంది. విరక్తి భావన తొలగి పోయేందుకు ఇదే సరైన పద్ధతి.
- ఒక పనిని చేస్తున్నప్పుడే, ఇంకొక పనిపట్ల ఆసక్తి ఏర్పడు తోందా? ఒక పనిని చేసి, ముగించిన పిదపే మీ యొక్క గుణగణాలు, విశ్వసనీయత తీర్మానించబడుతుంటాయనే విషయాన్ని అర్థం చేసు కోండి. ఆ తదనంతరం ఎటువంటి సందిగ్ధతలు ఉండవు.

నూతన సంవత్సరంలో వినూత్న ఆరంభము!

గత సంవత్సరంలో 12 నెలలను ఏవిధంగా గడిపామనే విషయాన్ని పరిశీలించి, 2026 నూతన సంవత్సరంలోని 12 నెలలలో ఏమేమి చేయాలనే పథక రచన చేయవలసిన కాలం ఇది. నూతన సంవత్సరంలో ప్రతిజ్ఞలు, వాగ్దానాలు అంటూ అన్నింటినీ ఈవిధంగానే పలువురు చేస్తుంటారు. 'దీనిని మనం చేయగలమా?'అని సందేహించకుండా, 'దీనిని చేసేందుకు తగిన మానసికబలం మనంలో ఎందుకు లేదు?'అనే ఆత్మ న్యూనతాభావంలో మునిగిపోకుండా, అనుకున్న పనులను సంతోషంతో చేయవచ్చు. అందుకు సాధారణమైన పద్ధతిలో మీ యొక్క జీవితాన్ని మార్చివేసే ఇటువంటి చిన్న చిన్న ప్రతిజ్ఞలను చేయండి...

- త్వరితంగా ముగించాల్సిన పనులు, కాలక్షేపాలకు మధ్య నెలకు రెండు పుస్తకాలనైనా చదవాలని ప్రతిజ్ఞ చేసుకోండి. వాటిలో ఒక పుస్తకం, మీ ఉద్యోగం లేక పరిశ్రమ, వ్యాపారాలకి సంబంధించిన పురోగమనం గురించిన సమాచారంతో ఉండాలి. ఇంకొక పుస్తకం, మీ మనస్సును బలపరిచేదిగా ఉండాలి. ఒక్కొక్కరోజు కాసేపైనా చదవడమనేది, మీ మెదడుకు నూతనోత్సాహాన్ని అందిస్తుంటుంది.
- ప్రస్తుతము అంతర్జాలములో అనేకవిధాలైన శిక్షణలు అందించబడుతున్నాయి. మీ పనికి సంబంధించిన విధంగా, మీ ఆసక్తికి సంబంధించిన ఏదైనా ఒక కొత్త శిక్షణలో ఈ సంవత్సరం చేరండి. అది మీకొక కొత్త అనుభవాన్ని అందిస్తుంటుంది. నేర్చుకోవాలనే మనస్తత్త్వం ఉన్నట్లయితే, మీరు పరిపక్వత పొందుతుంటారు.
- ఒక్కొక్కసారి దుకాణానికి వెళ్తున్నప్పుడు తాజా పండ్లను లేక కాయగూరలను కొనుక్కొచ్చి తినండి. ఒక్కొక్క ఋతువులో కాస్తుండే పండ్లను లేక కాయగూరలను తినడం, ఇప్పటివరకు తినని పండ్లు లేక కాయగూరలను తినేందుకు ప్రయత్నించండి.
- క్రెడిట్ కార్డులను కలిగివున్న పలువురు, ప్రతి నెల ఒక మెసేజ్ రాగానే, అందుకు తగిన డబ్బులను చెల్లిస్తుంటారు. లేకపోతే వాయిదాల పద్ధతిలో డబ్బులను చెల్లిస్తూ అప్పుల వలలో చిక్కుకుపోతుంటారు. ఒక్కొక్క నెల కార్డు స్టేట్‌మెంట్ రాగానే, దానిని చదివి చూడండి. ఏ యే విషయాలకు అధికంగా ఖర్చు చేశాం, ఏ యే విషయాలను వదిలేశామనే విషయాలు తెలుస్తుంటాయి. పొదుపుగా ఖర్చు చేయడం మొదలవుతుంది.
- కొన్ని కొన్ని పనులను చేసేందుకు మనం భయపడుతుంటాము. అయితే వాటిలో కొన్ని మనకు మంచిని చేసేవిగానే ఉండొచ్చు. ఆవిధంగా భయంతో ఇప్పటివరకు చేయకుండా వదిలేసిన పనిని ఈ సంవత్సరం చేయాలని ప్రతిజ్ఞ చేయండి. అది మిమ్మల్ని ఓ కొత్త వ్యక్తిగా మార్చేస్తుంటుంది.
- వారములో ఒక్కరోజైనా చరవాణిని, గణిని యంత్రం అంటూ వదిలేసి కొన్ని గంటలపాటైనా బ్రేక్ ఇవ్వండి. కుటుంబసభ్యులతో సంభాషణ, ఉద్యానవనంలో నడక వ్యాయామం, ఏదైనా పుస్తకాన్ని చదవడం అంటూ సమయాన్ని గడపండి.
- ఇల్లు, కార్యాలయములో మీ బెంచీ అంటూ అన్నీ పరిశుభ్రంగా ఉండాలి. అది మనస్సును ఉత్సాహ

వంతంగా చేస్తూ, పనులను చురుకుదనముతో చేయిస్తుంటుంది. ప్రత్యేకించి విరామ సమయం తదనంతరం మరచిపోకుండా శుభ్రం చేయడాన్ని అలవాటు చేసుకోండి.

- భవిష్యత్తు కోసం ఇప్పటివరకు ఎటువంటి పొదుపు చేయలేదా? ఈ జనవరి నెల నుండి మొదలుపెట్టి ఒక్కొక్క నెల కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని ప్రతిజ్ఞ చేయండి. అంతకుముందు నుంచే పొదుపు చేసే అలవాటు ఉన్నవారు, ఆ పొదుపు మొత్తాన్ని ఇంకొంచెం పెంచేందుకు ప్రయత్నించాలి.
- వయస్సుపైబడే కొలదీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. ముఖ్యంగా ఒక్కొక్కరోజు కనీసం 20 నిముషాలపాటైనా నడవడాన్ని అలవాటు చేసుకోవాలి. సమయాన్ని ఖర్చు చేయడం కంటే వేరే ఎటువంటి ఖర్చులు ఉండవు. శరీరానికి సూర్యరశ్మి, శ్వాసించేందుకు పరిశుద్ధమైన ప్రాణవాయువు లభించే అవకాశం ఉంది. శరీరం బలపడుతుంది. రోజూ కొన్ని నిముషాలపాటైనా ధ్యానం చేయడం మనస్సుకు ప్రశాంతతను అందిస్తుంటుంది.
- రాత్రిపూట ఎక్కువసేపు మేల్కొని దృశ్యశ్రవణ యంత్రాన్ని చూస్తూ ఉండిపోకుండా, సామాజిక మాధ్యమాలలో సమయాన్ని గడుపుతూ ఉండిపోకుండా, రోజూ ఒక ప్రత్యేకించిన సమయానికి ఖచ్చితంగా నిద్రపోవాలని నిర్ణయించుకోండి. సాధారణంగా తగినంత నిద్ర, శారీరక - మానసిక ఆరోగ్యాలకు మంచిది. తగినంత విశ్రాంతి తీసుకున్నట్లయితే, పనులను చురుగ్గా చేసేందుకు కుదురుతుంది.
- రోగ లక్షణాలను ముందుగానే శ్రద్ధగా పరిశీలించి, వైద్యుని సంప్రదించడం, ప్రత్యేకించిన కొంతకాలం తదనంతరం సంపూర్ణ ఆరోగ్య పరీక్షను (మాస్టర్ హెల్త్ చెకప్) చేయించుకోవడం మంచిది. తత్ఫలితంగా రోగాలను ప్రారంభదశలోనే తెలుసుకుని, తగిన చికిత్సతో ఆ యా రోగాలనుంచి బయటపడేందుకు కుదురుతుంది. దీర్ఘాయుష్షుకు తోడ్పడుతుంటుంది.
- నెలలో ఏదో ఒకరోజు, ఏదో ఒక వేడుక చేసుకోవాలి. పుట్టిన రోజు, నూతన సంవత్సరం, పెళ్ళిరోజు, మాతృదినోత్సవం, పితృదినోత్సవం, పిల్లలరోజు అంటూ ముఖ్యమైన రోజులలో కుటుంబ సభ్యులందరూ కలసిపోయి వేడుక చేసుకోవడం, ఆరోజు విలువైన బహుమతులను పంచుకోవడం ద్వారా జీవితం సంతోషభరితంగా మారిపోతుంటుంది.
- నడక వ్యాయామం చేయడం, యాత్రలకు వెళ్ళడం, బంధుమిత్రుల ఇళ్ళల్లో జరుగుతుండే వేడుకలకు హాజరు కావడం వంటి సందర్భాలలో పలువురు చరవాణి పరికరంలో ఫోటోలను తీసుకుంటుంటారు. మధురమైన జ్ఞాపకాలుగా అవి భద్రపరుచబడుతుంటాయి. ఆ తదనంతర కాలంలో ఆ యా ఫోటోలను చూస్తున్నప్పుడు అలవికానంత సంతోషానందాలు లభిస్తుంటాయి. అలా వేడుకలకు హాజరు కావడం వలన బంధాలు బలపడుతుంటాయి.
- జీవితంలో పలువురి సాయం వలన మనం పైకెదిగేందుకు కుదిరిందనే విషయం నిజం. యువప్రాయంలో సాయం చేసిన ఒక స్నేహితుడు, పాఠశాలప్రాయంలో మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు ఉన్నత చదువును చదువుతున్నప్పుడు ఆర్థికసాయం చేసినవారు, ఉద్యోగంలో చేరినప్పుడు దానికి సంబంధించిన మెలకువలను నేర్పించిన సీనియర్ ఉద్యోగి అంటూ అందరినీ మరచిపోకుండా సమయం సందర్భం లభించినప్పుడు కృతజ్ఞతలను తెలియజేయండి.
- ఏమాత్రం పరిచయంలేని వ్యక్తులను చూసినప్పుడు చిరునవ్వులను చిందించడం, మంచి పనులను చేసిన వ్యక్తులను మనసారా అభినందించడం అనే విషయాలు మన ఒక్కొక్క రోజును ఆనందమయంగా మార్చేస్తుంటాయి.
- బంధుమిత్రులతో తరచుగా మాట్లాడుతుండాలి. కుదిరినప్పుడు వారిని కలుసుకోవడం, పుట్టినరోజులు మరియు వివాహ రోజుల సందర్భాలలో చరవాణి ద్వారా అభినందనలు తెలియజేయడం ద్వారా వారితోనున్న బంధాన్ని మరితంగా బలపరుచుకున్నట్లవుతుంది.
- సంవత్సరంలో రెండుసార్లు అయినా యాత్రలను చేయండి. కొత్త ప్రదేశాలకు వెళ్ళడం వలన మనకు నూతన అనుభవాలు లభిస్తుంటాయి. మనస్సును ఉత్సాహవంతంగా మార్చేస్తుంటాయి. •

ఒక సంస్థలో పని చేస్తుండే పలువురు, అంతకుముందు తాము పని చేసిన సంస్థలను గురించిన మంచి విషయాలను గురించే మాట్లాడుకుంటుంటారు. 'అక్కడ ఎక్కువ బోనస్‌ను ఇస్తుంటారు', 'అక్కడ క్యాంటిన్‌లో భోజనం చాలా రుచిగా ఉంటుంది', 'అక్కడ మా మేనేజర్ బంగారం'అంటూ వివరిస్తూ, 'అక్కడ్నుంచి ఇక్కడికి వచ్చి ఇరుక్కుపోయాను'అంటూ గొణుగుతూనేవుంటారు.

''సరే, అంత మంచి సంస్థను వదిలేసి, ఇక్కడకు ఎందుకు వచ్చారు?''అని అడిగితే, జవాబు చెప్పేందుకు తడబడుతుంటారు. అధిక జీతమో, అదనపు సౌకర్యాలో, పదోన్నతో, ఏదో ఒక విషయం వారిని ఆ చోటు నుంచి మార్చేసింది. అయితే, కొత్త ఉద్యోగంలో లభిస్తోన్న అదనపు సౌకర్యాలను, ఆదాయాన్ని పట్టించుకోకుండా గతకాలంలోనే జీవిస్తుంటారు.

ఇది తప్పు. జీవితంలో పైకెదిగేందుకు అడ్డురాయిలాగ ఈ పద్ధతి ఉంటుంటుంది. వీటిని దూరంగా తరిమివేసి, ఏ పనిలోనైనా ధైర్యంగా కొన్ని విషయాలను ప్రారంభించండి...

- ఒక సంస్థలో కొన్ని పద్ధతులు ఎంతోకాలంగా మారకుండానే ఉంటుంటాయి. నేటి పరిస్థితులలో అవి ఏమంతగా అవసరంలేనివని మీకు అనిపించవచ్చు. సంస్థ పురోగతికి అవి అడ్డంకులుగా ఉండ వచ్చు. వాటిని మార్చేందుకు గొంతు ఇవ్వండి. అందుకోసం తగాదా పడనవసరం లేదు. ఆవిధంగా చేసినట్లయితే మీకు 'గొడవలు చేసే వ్యక్తి'అనే పేరు వస్తుంది. వాటిని మార్చినందువలన ఎటువంటి ఫలితాలు లభిస్తాయనే విషయాన్ని దృఢచిత్తంతో వివరించండి. తక్షణమే మీరు అనుకున్న మార్పులు జరుగుతుంటాయి.
- పైఅధికారులు చెప్పిన విషయాలను కళ్ళు మూసుకుని చేసే కాలం ప్రస్తుతం మారిపోయింది. వారు స్పష్టమైన ఉత్తర్వు జారీ చేయకపోయినట్లయితే, వారు చెప్పినది చేసినట్లయితే సంస్థకు నష్టం వస్తుందని అనిపించినట్లయితే, వారు చెప్పే విషయం తప్పుగా అని పించినట్లయితే ధైర్యంగా ప్రశ్నించండి. సంస్థ యొక్క క్షేమం కోసం ప్రశ్నించడంలో తప్పు లేదు. తగిన సమయంలో ప్రశ్నించకపోయి నట్లయితే, సమస్యలకు తగిన పరిష్కారాలు లభించవు. ఆ సమ స్యకు తగిన పరిష్కారం లభించినప్పుడు, సదరు పైఅధికారుల నుంచే మీకు అభినందనలు లభిస్తుంటాయి.
- మార్పులకు గొంతివ్వడం, ప్రశ్నించడం అంటూ ధైర్యాన్ని చూపించినప్పటికీ, అణకువతో ఉండండి. పైఅధికారుల నుంచి క్రింది స్థాయి ఉద్యోగుల వరకు అందరితో మర్యాదగా ప్రవర్తించండి. కోపావేశాలతో మాట్లాడుతుండే అధికారుల ముందు అణకువతో ప్రవర్తించడం, మీ గౌరవాన్ని పెంచుతుంటుంది. అటువంటప్పుడే యాజమాన్యం మీ ప్రశ్నలను చెవియొగ్గి వింటుంటుంది.

● పని చేసేచోట ఏదో ఒక విషయం సరిగ్గా లేదని మీకు అనిపించవచ్చు. తోటి ఉద్యోగుల అభిప్రాయాలను అడగండి. అందరికీ అలాగే అనిపించినట్లయితే, దానిని ఏవిధంగా మార్చాలనే విషయమై చర్చించండి. ఆ తదనంతరం యాజమాన్యంతో మనస్సు విప్పి మాట్లాడండి. 'ఇది పలువురి అభిప్రాయం'అని చెబుతున్నప్పుడు, దానికి తగిన మర్యాద ఉంటుంది.

● సంస్థలో ధనాత్మక మార్పులను తీసుకొచ్చేందుకు మీరు మాట్లాడినట్లయితే, మిగతా ఉద్యోగులకు మీరు ముందస్తు ఉదాహరణగా ఉంటుంటారు. 'ఈ ఆఫీస్ ఇంతే. ఇక్కడ ఏమీ మారదు'అని గొణగడం వలన ఎటువంటి ఫలితం లేదనే విషయాన్ని గ్రహిస్తుంటారు. దానిని మార్చేందుకు ప్రయత్నిస్తారు. ఇటువంటి ఆశావహ భావన అంతటా వ్యాపిస్తున్నప్పుడు, అది సంస్థకు మంచినే చేస్తుంది. సంస్థ అభివృద్ధి దిశగా కదులుతుంటుంది. తద్వారా మీరు ఒక రోల్‌మోడల్‌గా గుర్తించబడుతుంటారు.

● ఒక పనిని ఒక ప్రత్యేకించిన పద్ధతిలో చేయమని చెబుతుంటారు. అయితే, అంతకంటే సులభంగా వేరొక పద్ధతిలో చేయవచ్చుననే విషయం మీ మనస్సులో తలెత్తుతుంటుంది. 'దీనిని ఈవిధంగా చేద్దాం'అని చెప్పండి. ఉదయాన్నే ఎక్కువసేపు మీటింగులను జరపడం వలన ఉత్పత్తి తగ్గుతున్నట్లయితే, మీటింగ్ సమయాన్ని మార్చడమో, తగ్గించడమో చేయమని చెప్పండి. సమస్యలకు తగిన పరిష్కారాలను చెప్పినప్పుడే మంచి ఫలితాలు లభిస్తుంటాయి.

● పనిభారం అధికంగా ఉన్నప్పుడు, దానితోపాటు ఇంకొక పనిని చేయమని చెప్పినట్లయితే, ఎటువంటి సంకోచం లేకుండా కుదరదని చెప్పండి. కుదరదని ఎందుకు చెబుతున్నారనేదానికి తగిన కారణాన్ని వివరించి చెప్పండి. ఒక పనిని పూర్తిగా చేసి ముగించకుండా, ఇంకొక పనిని ప్రారంభించడం వలన సంస్థకు నష్టం ఏర్పడుతుందనే విషయాన్ని స్పష్టంగా వివరించండి. సదరు ఇంకొక పనిని ఎవరు చక్కగా చేయగలరనే విషయాన్ని కూడ చెప్పండి.

● పనులను నాయకత్వ లక్షణాలతో చేయండి. తోటి ఉద్యోగులలో ఒకరు, పలు పనులను ముగించలేక అవస్థలు పడుతున్నాడా? సదరు వ్యక్తికి తగిన సాయాన్ని చేయండి. ఒక పనిని ముగించేందుకు, కార్యాలయ సమయాన్ని కూడ దాటుకుని కృషి చేయవలసి వస్తోందా? ఎటువంటి సందిగ్ధత లేకుండా అదనంగా కృషి చేయండి. కొత్త పనిని ఏవిధంగా ప్రారంభించాలో తెలియక సహోద్యోగులు సందిగ్ధతకు లోనవుతున్నారా? ఆ పనిని గురించి మీకు తెలిసినట్లయితే, ముందుకెళ్ళి ఆరంభించండి. ఎటువంటి పరిస్థితులలోనైనా ముందుకొచ్చి పనిని చేసే వ్యక్తిగా గుర్తింపును పొందండి.

● నేటి పోటీ ప్రపంచంలో, ఇతరులకు సరిసమంగా లేక వారికంటే అత్యుత్తమంగా పని చేసేందుకు పలువిధాలైన ప్రతిభాపాటవాలను కలిగివుండాలి. ఆ యా నైపుణ్యాలను ఖచ్చితంగా నేర్చుకోండి. సరైన లక్ష్యాలను నిర్ణయించుకుని కార్యనిర్వహణ చేయండి. ఎదుటివారు నిరాశావహంగా మాట్లాడినప్పటికీ, హేళన చేసినప్పటికీ, ఆ విషయాలను ఏ మాత్రం పట్టించుకోవద్దు. పెద్ద పెద్ద కలలను కనండి.

● దొరికిన ఉద్యోగంతో, అందుకుంటోన్న జీతంతో ఎట్టి పరిస్థితులలో తృప్తి చెందవద్దు. కొత్త కొత్త అవకాశాలను వెదికి పట్టుకుంటూ కఠోరశ్రమను చేసేందుకు ఏమాత్రం వెనుకాడవద్దు. మీరు పని చేస్తోన్న సంస్థలో ఒక సవాలుతో కూడిన పనిని చేయించాలని కార్యనిర్వాహకవర్గం భావిస్తున్నప్పుడు, వారికి ముందుగా మీ పేరు గుర్తుకు రావాలి. అటువంటి మంచి పేరును సంపాయించండి. ●

RAMRAJ

తేటతెలుపు

భావనలు

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 10
జనవరి, 2026
విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు
కె.ఆర్. నాగరాజన్

సంపాదకుడు
టి.జె. జ్ఞానవేల్

కార్యనిర్వాహక సంపాదకుడు
ఐ. అరుణ్

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
నెం: 188, క్రింది అంతస్తు,
14 వ క్రాస్ వీధి జంక్షన్, డిఫెన్స్ కాలనీ,
ఈక్కాడుత్తాంగల్, చెన్నై - 600 032.
చరవాణి : 99529 20801
email : contacttharu@gmail.com

ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.

Published by
K.R. NAGARAJAN
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137

ప్రారంభం సులభం!

ఒక వాహనానికి తాళం త్రిప్పి స్టార్ట్ చేసి పయనాన్ని మొదలుపెట్టేవిధంగా, జీవన పయనాన్ని కొత్తగా ప్రారంభించడమనేది అంతటి సులభమైనదా? మీరు మనస్సు పెడితే, అది సులభమే.

అందరికీ జీవితం ఒక్కసారే. దానిని సంతోషానందాలతో, విజయవంతంగా, అర్థవంతమైనదిగా జీవించాలి. అందుకోసం ఎటువంటి పరిస్థితులలోనైనా మారేందుకు సిద్ధంగా ఉండాలి. ఎదురుచూడని క్లిష్టపరిస్థితులు ఎప్పుడైనా ఎదురుపడవచ్చు. చిరునవ్వులతో వాటిని దాటుకుని వెళ్ళడాన్ని అలవాటు చేసుకుంటే చాలు, మీ జీవితం ఉత్సాహవంతముగా మారిపోతుంటుంది.

ఇద్దరు బాలురు!

దేవాలయంలో పూజలు జరుగుతున్నప్పుడు ఇద్దరు బాలురు సాయం చేస్తుంటారు. ఒక బాలుడు ఐరోపాలోని యుగోస్లావియా అనే దేశంలోని ఒక దేవాలయంలో సేవలు చేశాడు.

యుగోస్లావియా బాలుడిని, అతను సేవలు చేస్తోన్న దేవాలయానికి చెందిన మతగురువు కఠోర పదజాలంతో తిడుతూనేవుంటాడు. ఆ బాలుడు ఏ పనిని చేసినప్పటికీ, అందులో ఒక లోపాన్ని చూస్తూనేవుంటాడు. ఒకరోజు పూజను ప్రారంభించేందుకు మైనపువత్తిని వెలిగించి, తీసుకొస్తున్నప్పుడు మైనపువత్తి ఆ బాలుడి చేతుల్లోనుంచి కింద పడిపోయింది. కార్పెట్లపై నిప్పు వ్యాపించి, మండుతూ చాలా నష్టం జరిగింది. వెంటనే మతగురువు ఆ బాలుడి చెంపలపై కొట్టి, ''నువ్వొక పనికిమాలినవాడివి. వెంటనే ఇక్కడ్నుంచి వెళ్ళిపో''అని అరుస్తూ, ఆ బాలుడిని బయటకు నెట్టివేశాడు.

తరిమివేయబడిన ఆ బాలుడు, వీధి చివరనున్న నేరస్థులతోపాటు కలసిపోయాడు. దయాదాక్షిణ్యాలు లేనివానిగా, దైవభక్తి లేనివానిగా పెరిగిన అతను, ఆ తదనంతర కాలంలో ఆ దేశాన్ని పరిపాలించే సర్వాధికారిగా ఎదిగి, లక్షలమందిని వధించాడు.

ఇదేవిధమైన సంఘటన అమెరికాలో కూడ జరిగింది. మైనపువత్తిని పొరపాటున క్రింద పడేసిన బాలుడిని ఆదరణతో భుజం తట్టిన మతగురువు, ''భయపడకు. ఇది అందరికీ ఎదురవుతుంటుంది. ఇంకొకసారి ఇలాంటి పొరపాటు జరగరాదు''అంటూ సాంత్వన వచనాలను పలికాడు. ఆ తరువాతికాలంలో సదరు బాలుడు ప్రజలు అభిమానించే మతగురువుగా మారిపోయాడు. కోపావేశాలకంటే, కరుణ, ఆదరణ మంచి ఫలితాలను అందిస్తుంటాయి. వీటిని అలవాటు చేసుకునేందుకు ప్రయత్నించుదాం.

సమస్య ఎవరిది?

ఇంట్లో అమ్మ - నాన్న నిత్యం పోట్లాడుకుంటూ వుండటాన్ని చూసిన ఒక యువకుడు వేదనాభరితుడైపోయాడు. వేదననుంచి బయటపడాలనుకుంటూ మద్యం త్రాగడం మొదలుపెట్టాడు. మద్యపానానికి బానిసైపోయినందువలన, అతను సరిగ్గా చదువలేకపోయాడు. ఎప్పుడూ పరీక్షలలో మంచి మార్కులు పొందుతుండే అతను, ఇప్పుడు పరీక్షలలో ఉత్తీర్ణుడు కావడం లేదు. అధ్యాపకులు తిట్లదండకాలను వల్లించసాగారు. స్నేహితులు అతడి నుంచి దూరముగా జరిగారు. అతని శారీరక ఆరోగ్యం దెబ్బతినింది. ఈవిధంగా తన చుట్టూవున్నవన్నీ సమస్యలుగానే అతనికి అనిపిస్తుండగా, అతను మరింతగా మద్యపానమును సేవించసాగాడు. నిద్ర చెడిపోయింది. ప్రశాంతత మాయమైపోయింది. మంచిపేరు కోల్పోవడం జరిగింది.

విపరీతమైన కడుపునొప్పితో ఒకరోజు ఆసుపత్రికి వెళ్ళి వైద్యునికోసం వేచియుండగా, అక్కడకు విపరీతమైన అనారోగ్య సమస్యలతో రోగులుగా వచ్చినవారిని చూసి దిగ్భ్రాంతికి లోన

మారవలసినది ఎవరు?

ఏ ఒక్క పనిలోనైనా ఒక కొత్త ప్రారంభం దిశగా వెళ్తున్నప్పుడు ఒక విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. మనకోసం ఈ ప్రపంచం ఎట్టిపరిస్థితులలో మారదు. మార్పు అనేది మనలోనే మొదలవుతుండాలి. అందుకు మన ఆలోచనావిధానం, కార్యనిర్వహణ మారాలి. ఎటువంటి పరిస్థితుల మధ్య ఉన్నప్పటికీ, అందులోనున్న మంచి విషయాలను చూడటాన్ని నేర్చుకోవాలి.

ఒక పరిశ్రమను ప్రారంభించి, సమస్తం కోల్పోయి, క్లిష్ట పరిస్థితుల మధ్య అల్లాడుతుండే ఒకతను, 'అంతా పోయింది' అని వ్యథాభరితుడైపోయినట్లయితే, అతను దాని నుంచి బయటపడేందుకే కుదరదు. 'అన్నీ కోల్పోయినప్పటికీ ఏమైయ్యింది? అప్పుల్లో కూరుకుపోలేదు. అది చాలు. నాపట్ల నున్న నమ్మకంతో అప్పులు ఇచ్చేవారి సాయంతో మరలా ఆ పరిశ్రమను మొదలుపెట్టి సాధిస్తాను' అంటూ భావించే ఒకతను, మరలా ఆ పరిశ్రమలో విజయశిఖరాన్ని చేరుకోవచ్చు. ఉద్యోగాన్ని కోల్పోయిన ఒకతను విరక్తిభావనతో వ్యథాభరితుడైపోయినట్లయితే, అతనికి భవిష్యత్తే కంటికి కనిపించదు. 'నేను దీనికంటే మంచి ఉద్యోగాన్ని పొందుతాను'అని భావించినట్లయితే, అతనికి అవకాశాలు లభిస్తాయి. దేన్నైనా విభిన్న దృక్కోణంతో చూస్తుండేవారికి, నూతన ఆరంభం తథ్యం.

య్యాడు. ప్రమాదంలో కాలును కోల్పోయిన వ్యక్తి, మూత్రపిండాల సమస్యతో డయాలసిస్ చేయించుకునేందుకు మహిళ, పుట్టుకతోనే లోపాలతో అవస్థలు పడుతోన్న చిన్నారి అంటూ ఎంతోమంది వైద్యుడిని సంప్రదించేందుకు వేచియున్నారు. అయితే వారు ఎలాంటి విరక్తి భావన లేకుండా సమస్య నుంచి బయటపడాలని ఆశిస్తున్నారు. 'వీళ్ళ సమస్యలతో పోల్చి చూసుకుంటే నాదొక సమస్యా?!'అని భావించిన అతనికి, తన యొక్క మద్యపాన సమస్యే, ఒక ప్రధాన సమస్య అనే విషయం అవగతమయ్యింది.

ఆ క్షణం నుంచి మద్యపానాన్ని సేవించడాన్ని నిలిపివేశాడు. క్రమశిక్షణతో కళాశాలకు వెళ్ళడం మొదలుపెట్టాడు. మంచి మార్కులను పొందడాన్ని ప్రారంభించాడు. ప్రస్తుతం అతనితో స్నేహితులు కలసిపోతున్నారు. ప్రొఫెసర్లు పొగడ్తల వర్షాన్ని కురిపించసాగారు. ఇంట్లో అతని వలన మొదలవుతుండే తగాదాలు ఆగిపోయాయి. జీవితంలో అపజయాలు ఎదురౌతున్నప్పుడు 'దీనికి నేనే కారణమా?'అని ప్రశ్నించుకుంటే, సరైన పరిష్కారం లభిస్తుంటుంది.

వయస్సు ఎంత?

ఒక సాధువు దగ్గర ఆశీర్వాదాన్ని పొందేందుకు ఒకతను వచ్చాడు. అతని వయస్సు 70 యేళ్ళకు పైబడే ఉంటుంది. అయితే వృద్ధాప్యపు తడబాటు నడక లేకుండా ఉత్సాహంగా నడుచుకుంటూ వచ్చాడు. నేరుగా సాధువు ముందు కెళ్ళి నిలబడి, ''ఈ బాలుడిని ఆశీర్వదించండి స్వామీ!'' అంటూ సవినయంగా వేడుకున్నాడు. అతనివైపు సందిగ్ధతతో చూసిన సాధువు, ''బాలుడనని అంటున్నారు. మీ వయస్సు ఎంత?'' అడిఅడిగాడు. ''నాలుగేళ్ళు'' అని చెప్పాడు ఆ పెద్దాయన. ''అదెలాగ?'' అని సాధువు ప్రశ్నించగా, ''నేను చేసిన తప్పులను సరిదిద్దుకుని, నాలుగు సంవత్సరాలకు ముందు కొత్తగా జీవితాన్ని ప్రారంభించాను, ఆ పునర్జన్మకు సంబంధించిన వయస్సునే నా వయస్సుగా భావిస్తున్నాను'' అని బదులిచ్చాడు ఆ పెద్దాయన!

మరలా వినూత్న ఆరంభం!

సముద్ర తీరాన మట్టితో ఇల్లు కడుతూ ఆటలాడుతుండే చిన్నారి, సముద్రపు అలలు దూసుకొచ్చి, ఆ ఇంటిని కరిగించినప్పటికీ, వేదన చెందకుండా మరలా ప్రారంభం నుంచి వినూత్నంగా ఇంటిని కట్టడాన్ని మొదలుపెట్టడం జరుగుతుంటుంది. అయితే, పెరిగి పెద్దయినవారే, ఒక సమస్య ఎదురైనప్పుడు కృంగిపోతుంటారు. అలా కాకుండా మరలా వినూత్నంగా ఆరంభించడం ఎలాగ?!

- ఒక అపజయం నుంచి బయటపడి, మరలా అదే పనిని లేక వ్యాపారాన్ని చక్కగా చేసి విజయాన్ని పొందడమనేది ఒకవిధమైన పునర్వికాసవంతమైన జీవితం. అందుకు మీకు అనుభవం సాయపడుతుంటుంది. అయితే, వినూత్న ఆరంభం అనేది అది కాదు! ఏదో ఒక పనిని చేసి, అందులో అన్నింటినీ కోల్పోయి, కొత్తగా ఇంకొక పనిని సున్న నుంచి ప్రారంభించే పని ఇది. మిమ్మల్ని మీరు ఒక కొత్త మనిషిగా భావించినప్పుడే ఇది సాధ్యమవుతుంటుంది.
- ప్రస్తుతం మీరు ఎటువంటి పరిస్థితుల మధ్య ఉన్నారనే విషయాన్ని గ్రహించి, వాటిని అంగీకరించండి. ఎక్కడ నుంచి ప్రారంభించాలి, జీవన పథాన్ని ఏవిధంగా మార్చుకోవాలనే విషయాన్ని గురించి పథక రచన చేయండి.
- ఒక నూతన ప్రారంభం కావాలనుకున్నప్పుడు, మీ యొక్క గుణగణాలు కూడ వినూత్నంగా మారాలి. కోపం, విరక్తి, విద్వేషం, ఈర్ష్య వంటి లక్షణాలను దూరంగా విసిరేయండి. 'ఈ మార్గములో మనం పురోగమించాలి' అనే నమ్మకాన్ని మనస్సులో బలపరుచుకుని కార్యనిర్వహణ చేయండి.
- ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకేవిధమైన దైనందిన జీవితానికి అలవాటుపడివుంటారు. ఇకపై ఆ పరిస్థితి మారవచ్చు. కాబట్టి ఎటువంటి మార్పులకైనా సిద్ధముగా ఉండండి. 'ఇవన్నీ చేయాలా?' అనే విరక్తి భావన మనస్సులో తలెత్తడమనేది తప్పు. ఆవిధమైన భావనను అనుమతించవద్దు.
- నిరాశావహమైన మాటలను మాట్లాడుతూ, మిమ్మల్ని ఒక పరాజితునిగా భావిస్తుండే బంధుమిత్రుల నుంచి దూరంగా జరగండి. ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతూ ఉత్సాహపరుస్తుండే వ్యక్తులతోనే సంభాషించండి.
- ఎదుటివారు మీతో ఏ యే విషయాలను గురించి మాట్లాడుతున్నారనే విషయంలాగానే, మీరు మీతో ఏమి మాట్లాడుతున్నారనే విషయంకూడ ముఖ్యాతిముఖ్యం. మీయొక్క కార్యనిర్వహణ, మీరు సాధించాలనుకునే లక్ష్యం మాత్రమే మీ మనస్సులో బలంగా ముద్రితమై ఉండాలి. ఆ లక్ష్యాన్ని ఏవిధంగా సాధించాలనే విషయాన్ని గురించే మీ ఆలోచనలు ఉంటుండాలి.
- మీరు ఏ రంగంలో పని చేస్తున్నారో, ఆ రంగంలో అనుభవజ్ఞులైన మార్గనిర్దేశకుని సాయాన్ని అభ్యర్థించండి. సరైన దిశలో పురోగమిస్తున్నామా? లేదా? అనే విషయాన్ని ఆయన పరిశీలించి, తగినవిధంగా మార్గనిర్దేశం చేయడం జరుగుతుంటుంది.
- మన దృష్టి, భవిష్యత్తు కాలంవైపే ఉండాలని అవగతం చేసేవిధంగా, మన కళ్ళు ముందువైపుకే చూస్తుంటాయి. అయితే మన మనస్సు ఆ విషయాన్ని అవగతం చేసుకోకుండా, గతంలోకి వెళ్ళి, పాత తప్పులనే కదిలిస్తూ ఉంటుంది. గతంలో మీరు చేసిన పనులను ఏ ఒక్కటీ, మీ యొక్క భవిష్యత్తును తీర్మానించడం లేదు. ప్రస్తుతం ఏమి చేస్తున్నారనేదే ముఖ్యాతిముఖ్యం.
- రోగిని ఒక వైద్యుడు పరిశీలిస్తున్నట్లుగా, మీ యొక్క పురోగతిని అప్పుడప్పుడు పరిశీలించండి. సరైన దిశలో వెళ్తున్నామా, ఎంతదూరం పురోగమించాము, ఎంతటి శ్రద్ధాభక్తులతో ఉంటున్నాము, ఎదుటివారితో ఏవిధంగా ప్రవర్తిస్తున్నామనే విషయాలను శ్రద్ధగా గమనించండి. వినూత్న ఆరంభము మిమ్మల్ని ఓ కొత్త లక్ష్యంవైపుకు తీసుకెళుతుంటుంది. తద్వారా ఖచ్చితంగా మీరు విజయశిఖరాన్ని చేరుకోవడం జరగుతుంటుంది. ●

Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

RAMRAJ
LITTLE STARS®
KIDS DHOTIS • SHIRTS
SCAN QR CODE FOR
STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

RAMRAJ©
ACHARYA®
PANCHAKACHAM DHOTIS
True Spiritual
Strength Reflected
In Simplicity
SCAN QR CODE FOR
STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

RAMRAJ
mithu®
TOWELS
Pure Comfort.
Woven from nature's finest,
100% pure cotton and bamboo,
Mrithu Towels are crafted for
quick absorption, a gentle touch,
and effortless elegance
Made for everyday moments
that deserve a little more.
STORE LOCATION
Shop Online at
www.ramrajcotton.in
BAMBOO TOWELS
SIGNATURE TOWELS
TERRY TOWELS
STRIPED & CHECKERED TOWELS
SUPER SOFT & SUPER ABSORBENT
Available at Ramraj Showrooms and All Leading Textile Shops

మీ ఇంటికే రావలెనా? రావాలనుకుంటున్నారా?

తేటతెలుపు

చందాదారులుగా మారిపోండి!

'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కసంలాగ విరాజిల్లుతోంది.

ఒక సంవత్సర చందా రూ.200
రెండు సంవత్సరాల చందా రూ.380

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

VENMAII
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :
ఫోన్ :
0421–4304106, 98422 74137

ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii
A/C No: 1809135000000299
Karur Vysya Bank,Tirupur SR Nagar Branch
IFSC Code: KVBL0001809.

విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా : ~~రూ. 200~~ రూ.125 మాత్రమే. | రెండు సంవత్సరాల చందా : ~~రూ. 380~~ రూ.250 మాత్రమే.

సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా : ~~రూ. 200~~ రూ.125 మాత్రమే. | రెండు సంవత్సరాల చందా : ~~రూ. 380~~ రూ.250 మాత్రమే.

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.

ఒక సాధువు దగ్గరకు అతని శిష్యుడు వచ్చినప్పుడల్లా గొణుగుతూనేవుంటుంటాడు. ఒక్కొక్కసారి కొత్త కొత్త సమస్యలను చెబుతూ ఉంటాడు. ఆ సాధువు సహనంతో అతని సమస్యలను విని, తగిన పరిష్కారాలను చెప్పి పంపిస్తుంటాడు. ఆ తదనంతర మాసమే ఇంకొక సమస్యల పట్టికతో ఆ శిష్యుడు వస్తుంటాడు. అతని సమస్యలను వింటోన్న సాధువు 'ఒక మనిషి తన జీవితంలో ఇన్నిన్ని సమస్యలను రూపొందించుకునేందుకు కుదురుతుందా?'అని ఆశ్చర్యంలో మునిగిపోతుంటాడు. తన శిష్యుడు సమస్యలను గురించి చెబుతున్నప్పుడు విసుగ్గా కూడ అనిపిస్తుంటుంది.

ఒకసారి శిష్యుడు వచ్చినప్పుడు, సాధువు ప్రశాంతంగా అతడిని పిలిచాడు. ఒక గ్లాసు మంచినీళ్ళను తీసుకునిరమ్మని చెప్పాడు. అందులో ఒక చిటికెడు ఉప్పును కలుపుకుని, ఆ నీళ్ళను త్రాగమని చెప్పాడు. ఒక గుక్క త్రాగగానే ''అయ్యో, ఉప్పు''అంటూ ముఖం చిట్లించాడు ఆ శిష్యుడు. ఆ శిష్యుని భుజంపై చేయి వేసి, ప్రక్కనున్న కొలను దగ్గరకు పిలుచుకుని వెళ్ళాడు ఆ సాధువు. కొలను నీటిలో ఒక గుప్పెడు ఉప్పును వేశాడు. ఆ నీటిని త్రాగమని చెప్పాడు. ''ఎలాగ ఉంది?''అని ప్రశ్నించాడు. ''ఉప్పుగా లేదు''అని జవాబు.

''జీవితంలో సమస్య అనేది ఈ ఉప్పు వంటిదే. అది అధికంగా ఉండదు, తగ్గదు. సమస్యలను ఎదుర్కొంటున్నప్పుడు మన మనస్సును ఒక గ్లాసులాగ పెట్టుకున్నట్లయితే, నొప్పి అధికంగా ఉంటుంది. కొలనులాగ విశాలంగా ఉన్నట్లయితే, నొప్పి ఉండదు. గ్లాసులాగ ఉండటాన్ని నిలిపివెయ్. కొలనులాగ మారిపో''అని సాధువు చెప్పగానే, ఆయన చెప్పిన జీవనసత్యాన్ని అవగతం చేసుకున్న శిష్యుడు నమస్కరించి వెళ్ళిపోయాడు. ఆ తదనంతరం అతను సమస్యలతో రావడమనేది జరుగలేదు.

సమస్యలలో మునిగిపోయి లేచి, కొత్తగా జీవితాన్ని మరలా ప్రారంభిస్తున్నప్పుడు పలువిధాలైన సందిగ్ధతలు ఎదురుపడుతుండటం సహజం. వాటన్నింటినీ ప్రక్కను నెట్టి, జీవితంలో విజయపథాన్ని చేరుకునేందుకు కొన్ని విషయాలు ముఖ్యాతిముఖ్యం. అవి :

- ఇదే చివరి అవకాశం అంటూ కొత్తగా దేనినైనా ప్రారంభించినప్పటికీ, నమ్మకాన్ని కోల్పోకూడదు. ఆ పనిని సంతోషానందాలతో చేయాలి. సంతోషానందాలతో ఉంటుండేవారు ఏ పనినైనా చక్కగా చేస్తుంటారు.
- ఎక్కువగా కోల్పోయినప్పటికీ, ఆ సందర్భంలో మీ దగ్గర మిగిలిన విషయాలను తలుచుకుంటూ గర్వించండి. ఆ విషయమై భగవంతునికి కృతజ్ఞతలను తెలియజేయండి. మీలోనున్న ప్రతిభా పాటవాలను గురించి మీరే అభినందించుకోండి.
- అందరినీ తగిన గౌరవమర్యాదలతో చూడండి. ఏ ఒక్కరినీ వారి యొక్క స్థితిగతులను, నేపథ్యాన్ని తెలుసుకోకుండా గాయపరుచకూడదు. తోటివారిని అభిమానిస్తూ ఏ పనిని చేసినప్పటికీ, దాని ద్వారా మానసికతృప్తి లభిస్తుంటుంది.
- ఒక్కొక్క మనిషిలో ఖచ్చితంగా ఏదో ఒక ప్రతిభ ఉంటుంది. మనకు అవసరమైనప్పుడు, దానిని కనిపెట్టి ఉపయోగించుకోవడం ఉత్తమం. ఒక్కొక్కరి ప్రతిభాపాటవాలను గుర్తించండి. అయితే ఏ ఒక్కరినీ తక్కువగా అంచనా వేస్తూ, వారిని అవమానపరుచకూడదు. ఈ విషయంలో శ్రద్ధాభక్తులతో ఉండాలి.
- 100 యేళ్ళ ప్రాయములో కూడ నేర్చుకుంటుండేవారు ఉంటుంటారు. అన్ని విషయాలు వేగాతివేగంగా మారిపోతుండే ఈ ప్రపంచంలో ఉద్యోగం, పరిశ్రమ లేక వ్యాపారానికి సంబంధించిన కొత్త కొత్త విషయాలను నేర్చుకోండి.

- ఎదుటివారు చెప్పే విషయాలను చెవియొగ్గి వినండి. మీరు చేసే పనులకు అవి ఏదో ఒక విధంగా సాయపడుతుంటాయి. మార్గనిర్దేశకుల నుంచి వాడకందారుల వరకు అందరి అభిప్రాయాలను వినండి.
- మీరు ఏ పని చేసినప్పటికీ, అందుకు తగినవిధంగా న్యాయమైన కారణం ఉండాలి. అదేవిధముగా 'దీనిని చేస్తే, ఈ ఫలితం ఉంటుంది' అనే విషయాన్ని అవగతం చేసుకోవాలి. మంచి ఫలితాలను అందించే పనులనే చేయాలి.
- ఎదుటివారు చెబుతుండే ఉత్సాహవంతమైన మాటలు మిమ్మల్ని ప్రోత్సహిస్తుంటాయి. మీచుట్టూ అటువంటి మనుషులే ఉండేవిధంగా చూసుకోండి. అదేవిధంగా ఎదుటివారి సాధనలను పొగుడుతూ, ప్రోత్సహించండి. ఇచ్చినప్పుడే తిరిగి లభిస్తుంటుంది.
- ఎంతటి ఒత్తిళ్ళతో కూడిన పనులను చేస్తున్నప్పటికీ, క్లిష్టమైన పరిస్థితుల మధ్య ఉన్నప్పటికీ, చిరునవ్వులను చిందించడాన్ని మరువరాదు. సమస్యలను చిరునవ్వులతో దాటుకుని వస్తుండేవారు, ఎలాంటి పరిస్థితులలోనైనా సాధనలు చేస్తారు.
- అణకువ, ధైర్యం, ఋజువర్తన - ఈ మూడు విషయాలే ఒకరిని పురోగమింపజేస్తుండే నిచ్చెనలు. ఎట్టి పరిస్థితులలో ఈ లక్షణాలను వదిలేయరాదు. 'ఇతను ఒక విషయాన్ని చెబితే, అది సరిగ్గానే ఉంటుంది' అనే నమ్మకాన్ని ఎదుటివారి మనస్సులలో బలపరచండి.
- ఎక్కువమంది చేస్తున్నట్లుగా కాకుండా, తమ పనులను విభిన్నంగా చేస్తుండేవారే విజయాలను అందుకుంటుంటారు. ఇతరులు చేస్తుండే పనులను కూడ విభిన్నంగా చేస్తుండేవారు కూడ జయిస్తుంటారు. దేనిని చేసినప్పటికీ ఆ పనిలో మీ యొక్క ప్రత్యేకతను చూపించండి.
- కఠోరశ్రమను చేస్తున్నప్పుడు, మధ్యలో కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. విశ్రాంతి సమయంలో మనస్సును బలపరిచే పనులను చేయండి. కుటుంబసభ్యులతో సమయాన్ని గడపండి. అయితే సమయాన్ని వృథా చేయరాదు. ఏమాత్రం పనికిరాని వాగ్వివాదాలు అనవసరం.
- 'ఇది జరుగకుండా పోతుందేమో', 'ఇక్కడ మనం అడిగిన డబ్బులు లభించవా?' అంటూ నిరాశావహంగా ఎట్టి పరిస్థితులలో భావించవద్దు. మీకు నమ్మకం ఉన్నప్పుడే, అన్ని పనులు చక్కగా జరుగుతుంటాయి.
- ఎదుటివారు తప్పుగా భావిస్తారేమో అనుకుంటూ ఏ ఒక్క పనిని చేయరాదు. ఇతరుల అభినందలకోసమూ ఏ ఒక్క పనిని చేయరాదు. మీ మనస్సుకు ఏది సరిగ్గా అనిపిస్తుంటుందో, ఆ పనిని చక్కగా ముగించండి.
- ఎదుటివారు నమ్మకపోయినప్పటికీ, మిమ్మల్ని మీరు ఖచ్చితముగా నమ్మండి. మీ కలలను నిజం చేసుకునే విధానానికి అడ్డుగా ఉంటుండేది మీ మనస్సులోని సందేహాలు మాత్రమే. అటువంటి సందేహాలను దూరంగా తరిమివేయండి.
- మీ జీవితానికి సంబంధించిన సంపూర్ణ బాధ్యత మీదే. మీరు మారినప్పుడే అది మారుతుంటుంది. మీరు చేసిన తప్పులకు ఇతరులపై నిందారోపణ చేయవద్దు.
- కొత్తగా ఒక పనిని ప్రారంభించి చేయడమనేది పర్వతారోహణ వంటిది. మార్గం కఠినంగా ఉంటుంది. కొన్ని కొన్నిచోట్ల బాగా ఎత్తులోనున్నచోటు పైకి ఎక్కుతుంటారు, కొన్నికొన్నిసార్లు పల్లంలో దిగుతుంటారు. కానీ, చేరుకోవలసిన శిఖరం మీ దృష్టి నుంచి తొలగిపోకూడదు. అదేవిధంగా మీ యొక్క లక్ష్యాన్ని మరువరాదు.
- జయించాలనే తపన ఎప్పుడూ మీ మనస్సులో ఉంటుండాలి. ఒక చిన్నారి భోజనం చేసేందుకు నిరాకరించి, మంకుపట్టుతో పరుగులు పెట్టినప్పటికీ, తన వెంట పరుగులు పెడుతూ పట్టుకుంటుంది తల్లి. ఆ చిన్నారి దృష్టిని వేరేవైపుకు మళ్ళించి అన్నం తినిపిస్తుంటుంది. అటువంటి తల్లిలాగ మీ యొక్క కార్యనిర్వహణ ఉంటుండాలి.
- కొత్తగా ప్రారంభించిన పని ద్వారా మీరు అందుకోబోతోన్న విజయాన్ని ఊహించుకోండి. ఊహాత్మంగా చూసే దృశ్యం త్వరలో నిజంగా మారిపోతుంటుంది.

●

పునర్జన్మ ఎత్తండి!

తన బూడిద నుంచి మరలా ప్రాణంతో పైకి ఎగురుతుంటుందని ఫీనిక్స్ పక్షిని గురించి వర్ణిస్తుంటారు. కల్పితమైన పక్షి అయినప్పటికీ, కష్టాల నుంచి బయటపడాలనుకునే వారందరికీ నమ్మకాన్ని అందించే ముందస్తు ఉదాహరణ ఆ ఫీనిక్స్ పక్షి. ఈల వేయగానే సుడిగాలిలాగ పరుగులు పెడుతుండే పరుగుపందెం క్రీడాకారులు లాగ, నూతన ప్రారంభంతో ముందుకు దూసుకెళ్ళేందుకు కొన్ని మార్గాలు :

- ఇతరులతో పోల్చుకుంటూ, వారికంటే ఉన్నతమైన జీవితాన్ని జీవించాలని అనుకోవద్దు. మీ యొక్క గతకాలపు పరిస్థితులకంటే అత్యున్నత స్థాయిని పొందాలని భావించండి.
- కోపంగా ఉన్నప్పుడు, విరక్తి భావనతో ఉన్నప్పుడు ఎలాంటి నిర్ణయాలను తీసుకోవద్దు. బాగా ఆలోచించిన పిదపే ఒక నిర్ణయాన్ని తీసుకోండి. ఆ తరువాత దాని నుంచి వెనక్కి తగ్గవద్దు.
- మీరు చేసిన పనులకంటే, చేయకుండా వదిలేసిన పనులనే తలుచుకుంటూ భవిష్యత్ కాలంలో వేదనపడుతుంటారు. కాబట్టి, ఎట్టి పరిస్థితులలో మంచి అవకాశాలను చేజార్చుకోవద్దు.
- 'ఇదే నా జీవితం' అంటూ తీర్మానించుకున్న ఒక విషయానికి సంబంధించి వెనక్కి తగ్గవద్దు. ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ ఏదైనప్పటికీ, అది మీ భావనలతో కలసిపోతుండాలి.
- గతంలో చేసిన తప్పులనుంచి 'దేనిని చక్కగా చేయాలి?' అనే విషయమై తగిన పాఠాన్ని నేర్చుకోండి. మరలా మరలా ఆ తప్పులనే తలుచుకుంటూ వేదనలో మునిగిపోతుండవద్దు. భవిష్యత్తును అత్యుత్తమంగా మార్చివేయగల విషయమే మీ యొక్క లక్ష్యంగా ఉండాలి.
- ఇతరులు చెప్పే విషయాలను గురించి ఎదురుచూస్తూ ఉండిపోవద్దు. మీ యొక్క తప్పొప్పులను పరీక్షిస్తూ తగిన నిర్ణయాలను తీసుకునేందుకు తగిన అత్యుత్తమ న్యాయాధిపతి మీరే. ఏమి చేశాము, ఏమి చేసివుండాల్సింది అనే విషయాలను గురించి ఋజువర్తనతో విశ్లేషించండి.
- అందరిపట్ల శ్రద్ధాభక్తులను చూపిస్తున్నప్పటికీ, మీ గురించి కూడ పట్టించుకోవాలి. కాస్తంత స్వార్థంతో ఉండటంలో తప్పు లేదు. నూతన ప్రారంభం అత్యుత్తమంగా ఉండేందుకు మీ యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాలు చక్కగా ఉండాలి.
- 'నేను ఓడిపోయినందువల్ల, ఏ ఒక్కరికీ నేనంటే ఇష్టమే ఉండటం లేదు' అనే విధంగా మానసిక వేదనతో కృంగిపోవద్దు. దేవుడినే ద్వేషించేవారు ఈ ప్రపంచంలో ఉన్నారు. ముందుగా మిమ్మల్ని మీరు అభిమానించడం మొదలుపెట్టినట్లయితే, ఎదుటివారు కూడ మిమ్మల్ని అభిమానించడం మొదలుపెడుతుంటారు.
- వ్యర్థ ప్రసంగాలు చేస్తుండే మనుషులతో వాగ్వివాదాలను చేస్తూ మీ యొక్క మానసిక ప్రశాంతతను కోల్పోవద్దు. వారి యొక్క అభిప్రాయాలను వారే విశ్వసించనీయండి. మీరు చేయాలనుకుంటున్న విషయాలపట్ల స్పష్టతను కలిగివుండాలి.
- మీ సాయాన్ని పొందాలనుకుంటుండేవారు, మిమ్మల్ని అభిమానించే పలువురు అబద్ధంగా మిమ్మల్ని పొగడుతూవుండవచ్చు. ఆ విషయాలన్నింటినీ మీరు నమ్మేయవద్దు. ఋజువర్తనతో విమర్శలు చేస్తుండే మీ స్నేహితుల అభిప్రాయాలను చెవియొగ్గి వినండి.
- చేసే పనిలో మనకు తగినంత నైపుణ్యం లేదని గ్రహించినప్పటికీ ఫర్వాలేదు. దానిని వదలకుండా చేయండి. ప్రతిభావంతంగా చేసేవారిలాగానే, నిరంతర ప్రయత్నం చేస్తుండేవారు కూడ తప్పకుండా విజయాన్ని సాధిస్తుంటారు.
- సమస్యలు, అపజయాలు అంటూ ఏవి ఎదురైనప్పటికీ శోక సముద్రంలో మునిగిపోవద్దు. వాటి నుంచి బయటపడే మార్గాలను వెదకండి. ఆవిధమైన ప్రవర్తనే మిమ్మల్ని ఈ సమాజములో గౌరవనీయులుగా చూపిస్తుంటుంది.
- ఎటువంటి పరిస్థితులలోనైనా ఎదుటివారికి సాయం చేయాల్సిన పరిస్థితులను అలక్ష్యం చేయవద్దు. మీకు కూడ అవసరమైనప్పుడు ఇటువంటి పరోక్ష సాయాలు అందుతుంటాయి. ●

పలువురు తమ జీవితపర్యంతం బాగా పరిశీలించిన పిదపే ఖర్చు చేస్తుంటారు. పలు సమయాలలో ఖర్చు చేసేందుకు తగినంత డబ్బులు లేక నానాఅవస్థలు పడుతుంటారు. అయితే వీరు ఎంతో కష్టపడి సంపాయించిన డబ్బు, వేరెవ్వరికో ఉపయోగపడుతుంటుంది. వసతి సౌకర్యాలతో జీవించడం లాగానే, ఆరోగ్యవంతంగా, దీర్ఘాయుష్షుతో జీవించడమనేది కూడ ముఖ్యాతిముఖ్యం. అందుకు జీవితాన్ని తృప్తికరంగా, పరిపూర్ణంగా జీవించడాన్ని ప్రారంభించాలి.

ఒక స్మార్ట్‌ఫోన్ కొనుక్కున్నట్లయితే, అందులోనున్న నూతన సౌకర్యాలతో ముప్పావువంతును పలువురు ఉపయోగించడం లేదు. మాట్లాడేందుకు,

మెసేజ్‌లను పంపించేందుకు మాత్రమే అధికంగా ఉపయోగిస్తున్నారు. ఒక కారును కొనుక్కున్నట్లయితే, అందులోనున్న ముప్పావువంతు సౌకర్యాలను పలువురు ఉపయోగించడం లేదు. ఒక బ్రహ్మాండమైన భవనాన్ని నిర్మించుకున్నవారిలో, ఆ ఇంట్లోని గదులన్నింటినీ ఉపయోగించుకుంటుండేవారి సంఖ్య చాలా తక్కువ. ఒక దృశ్యశ్రవణ యంత్రంలో నూటికి పైగా ఛానళ్ళను చూసే అవకాశం ఉన్నవారు, పలు ఛానళ్ళను చూడటం లేదు. అయితే జీవితాన్ని ఈవిధంగా పట్టించుకోకుండా ఉండేందుకు కుదరదు. అందుకు తగిన అవగాహన ఖచ్చితంగా ఉంటుండాలి.

మీ జీవితానికి సంబంధించిన వనరులను, మీరు నూరుశాతం ఉపయోగించుకోవాలి. అందుకు ఆరోగ్యవంతంగా జీవించడం అత్యంతావశ్యకం. పోషక విలువలతో కూడన ఆహారాన్ని తినాలి. రోజూ ఏడుగంటలకు తగ్గకుండా నిద్రించండి. ఎంత బిజీగా ఉన్నప్పటికీ, శారీరక వ్యాయామానికి తగిన సమయాన్ని కేటాయించండి. మానసిక బలాన్ని అందించే అభ్యాసాలను పాటించండి. ఆరోగ్యవంతంగా ఉన్నట్లుగా అనిపించినప్పటికీ, ఆరోగ్య పరీక్ష చేయించుకోవడం మంచిది.

చాలా క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, వాటిని దాటుకుని పురోగమించడాన్ని అలవాటు చేసుకోవాలి. మీరు చెప్పే విషయాలు ఖచ్చితంగా ఉన్నప్పుడు, ప్రత్యర్థుల వాదనలు తప్పు అని గ్రహించినప్పుడు, వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నించాలి. మీరు అధికారం, బలం, అంతస్తులో పైస్థాయిలో ఉన్నప్పటికీ అణకువతో ప్రవర్తించండి. మీపట్ల శ్రద్ధ చూపించేవారికోసం సమయాన్ని కేటాయించండి.

మీ శక్తికి మించిన పనులను చేయాలని ఆశించవద్దు. మీ సమయాన్ని, శక్తియుక్తులను వృథా సంభాషణలతో ఖర్చు చేయవద్దు. మీ భవిష్యత్తును గురించిన కలలను కనండి. గతంలోని తప్పులను మరచిపోయేందుకు ప్రయత్నించండి. వాటిని గుర్తుచేసుకోవడం వలన ప్రస్తుత కాలపు సంతోషానందాలను, ప్రశాంతతను కోల్పోవడం జరుగుతుంటుంది. దాని వలన ఎటువంటి ఫలితం కూడ ఉండదు.

ఒక్కొక్కరోజు ఎదుటివారికి ఏవైనా ప్రత్యేకమైన విషయాలను చేరవేయండి. అన్ని వాగ్వివాదాలలో గెలవాలని అనుకోవద్దు. కొన్ని విషయాలపట్ల మీకు ఆసక్తి లేకపోయినప్పటికీ, వాటిని స్వీకరించేందుకు ప్రయత్నించండి. కానీ, మీరు చేసే పనులు సరైనవిగానే ఉండాలి.

ప్రస్తుతం మీరు ఉంటున్న పరిస్థితులు చక్కగా ఉంటున్నాయా లేక దారుణంగా ఉంటున్నాయా? అటువంటప్పుడు ఈ స్థితి ఏదో ఒక సమయంలో తప్పక మారుతుందనే విషయాన్ని అవగతం చేసుకోండి. ఒకరోజు ఉదయాన్నే అలసటగా అనిపించినప్పటికీ, సందిగ్ధత ఎదురైనప్పటికీ, ఆందోళనగా అనిపించినప్పటికీ త్వరితంగా సిద్ధపడుతూ కార్యనిర్వహణ చేయండి. తత్ఫలితంగా మీ జీవితంలో సంతోషానందాలు పొంగిపొర్లుతుంటాయి.

ప్రక్కకు తొలగి ఆరంభించండి!

తన పరిశోధనల ద్వారా ప్రపంచ ప్రసిద్ధి చెందాడు ప్రముఖ శాస్త్రవేత్త న్యూటన్. ఆయన ప్రతిపాదించిన మూడు చలన నియమాలు, ఇప్పుడు కూడ పాఠశాలల్లో పాఠ్యాంశాలుగా ఉన్నాయి. ఒకసారి ఆయనను కొంతమంది ''ఈ ప్రపంచమే మీ యొక్క తెలివి తేటలను చూసి ఆశ్చర్యంలో మునిగిపోతోంది. అయితే మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచేసిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా?''అని అడిగారు. న్యూటన్ వేరే ఎవరైనా ప్రముఖ వ్యక్తి పేరును చెబుతాడని వాళ్ళందరూ ఎదురుచూశారు. కానీ, ఆయన మాత్రం, ''మా ఇంట్లో పని చేస్తోన్న వయోవృద్ధుడైన పనిమనిషి నన్ను ఆశ్చర్యములో ముంచేస్తుండే మేధావి''అని చెప్పాడు. ఆయన జవాబును విన్నవాళ్ళందరూ ఆశ్చర్యములో మునిగిపోతుండగా, ఆయన ఆ విషయాన్ని వివరించాడు.

''ఒక చలికాలములో నేను మంటలకు ప్రక్కనే కూర్చుని చలి కాచుకుంటున్నాను. అప్పుడు గభాల్న చెమట పోసినట్లుగా అనిపించింది. వెంటనే ఆ పనిమనిషిని పిలిచి, 'మంటలను కొంచెం తగ్గించు' అని చెప్పాను. అందుకు అతను నవ్వుతూ'చెమట పోస్తున్నప్పుడు మంటలను తగ్గించడం, చలిగా అనిపిస్తున్నప్పుడు మంటలను పెంచడమనేది సరైన పరిష్కారం కాదు. చెమట పోస్తోందా? వెంటనే మంటల దగ్గర్నుంచి కొంచెం వెనక్కి జరగండి. ఆ యా సమస్యలకు పరిష్కారం లభించినట్లవుతుంది. మీకు ఏ ఒక్కరి సహాయం అవసరం లేదు'అని చెప్పాడు.

నేను కనిపెట్టిన మూడు చలన నియమాలకంటే, మన జీవితానికి అత్యంతావశ్యకమైన నియమము అని నేను దీనినే చెబుతుంటాను. జీవితంలో ఒక క్లిష్టపరిస్థితి ఎదురవుతోందా? దానికి కారణమైన వ్యక్తి నుంచి దూరంగా జరగండి. డబ్బు సమస్యలు ఎదురుపడుతున్నాయా? ఒక వస్తువును కొనుక్కోవాలనే ఆశను వదిలేయండి. ఈవిధముగా ఒక్కొక్క సమస్యనుంచి బయటపడినట్లయితే, సమస్యలు పరిష్కారమవుతాయి. మనకు ఏ ఒక్కరి సాయం అక్కరలేదు''అని వివరించాడు న్యూటన్.

క్లిష్ట పరిస్థితుల నుండి బయటపడి, కొత్తగా ప్రారంభించాల్సిన పరిస్థితులు జీవితంలో పలువురికి ఎదురుపడవచ్చు. ఒక ఉద్యోగాన్ని వదిలేసి, ఇంకొక ఉద్యోగంలో చేరడం, నష్టాలతోనున్న వ్యాపారాన్ని లేక పరిశ్రమను వదిలేసి వేరొక వ్యాపారాన్ని లేక పరిశ్రమను మొదలు పెట్టడం, జీవితంలో చేదు అనుభవాలనే అందిస్తోన్న బంధం నుంచి దూరంగా జరిగి, ఓ నూతన జీవితాన్ని ప్రారంభించడం, ఎదురుచూడని విధంగా వినూత్నమైన సమస్యలు ఎదుర్కోవలసి రావడము, అనుకున్నవి అనుకున్నవిధముగా జరగకపోవడం, నమ్మినవారే ద్రోహం చేయడం అంటూ ఎటువంటి పరిస్థితులలోనైనా ఒక నూతన వ్యక్తిగా కార్యనిర్వహణను ఏవిధంగా చేయాలి?

• కొత్తగా ఒక పనిని ప్రారంభించడమనేది ఎప్పుడూ కష్టంగానే ఉంటుంది. ప్రారంభదశలో ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆ విషయాన్ని మనఃస్ఫూర్తిగా స్వీకరించండి. 'ఏవిధంగా ఉన్న నేను ఈవిధంగా అయ్యానే' అంటూ మిమ్మల్ని మీరే కష్టపెట్టుకోవద్దు. 'నేనేమైనా తప్పు చేశానా?' అంటూ సందిగ్ధతలో మునిగిపోవద్దు. ఆ పనిని మనఃస్ఫూర్తిగా చేయండి. ప్రారంభదశ సమస్యలను దాటుకుని విజయశిఖరాన్ని చేరుకుంటుంటారు. ఆ తరువాత మీ విజయ పథానికి ఎటువంటి అడ్డంకులు ఎదురుపడవు.

• ఇప్పటివరకు చేసినదాని నుంచి పూర్తిగా బయటపడినప్పుడే, కొత్తగా ఇంకొకదానిని చేసేందుకు కుదురుతుంది. 'మనకు అలవాటైన ఒక పనిని కొనసాగించకుండా, పరిచయమే లేని ఏదో ఒక పనిని చేస్తున్నామే' అనే సందిగ్ధత తగదు. అలాంటి భావన మీ పనితీరును దెబ్బతీస్తుంటుంది. 'మనం గతంలో ఎంత సౌకర్యవంతంగా ఉన్నాం?' అంటూ పాత విషయాలను గుర్తు చేసుకుంటూ సమయాన్ని వృథా చేయవద్దు. తప్పో, ఒప్పో... తుడిచిపెట్టిన పలకలాగ మనస్సును శుభ్రపరుచుకుని కొత్త దిశలో అడుగుపెట్టాలి.

• కొత్తగా ప్రారంభిస్తున్నప్పుడు, మీరు ఇంతకుముందులాగ పాతమనిషిలాగ లేరనే విషయాన్ని ఒప్పుకోండి. అప్పుడు ఉన్న లక్ష్యాలు ఇప్పుడు లేవు. అప్పుడు మిమ్మల్ని ఆకర్షించిన విషయాలు, ఇప్పుడు మిమ్మల్ని ఆకర్షించేవిధంగా చేయలేవు. అప్పుడు మీకు ముఖ్యమైన వ్యక్తులుగా అనిపించినవారు, ప్రస్తుతం ముఖ్యమైన వ్యక్తులుగా ఉండరు.

• కొత్త ప్రదేశం, కొత్త మనుషులు, కొత్త పనులు అంటూ ఎప్పుడైనా వేరొక ఆరంభం ఎవరినైనాసరే ఆందోళనకు గురిచేస్తుంటాయి. పాతసుఖాలకోసం మనస్సు ఆతృత చెందుతుంటుంది. ఇప్పటివరకు కోల్పోయినవన్నీ ఒక బొక్కసంలాగ మనస్సులో అనిపిస్తుంటుంది. అయితే, పాతరణరంగంలో నిలబడి పోరాడుతూ నూతన విజయాలను అందుకునేందుకు కుదరదు. పోరాటంలో నష్టాలు సహజం. పాత రణరంగంలోని నష్టాలను మరచిపోయేందుకు ప్రయత్నించండి. ఆ యా పాత విషయాలను మరిచిపోవడం వలన చక్కగా కార్యనిర్వహణ చేసేందుకు కుదురుతుంటుంది.

• ఒక నూతన ఆరంభం అనేది, నూతన బాధ్యతలను స్వీకరించడం. కొత్త విషయాలను చేయడం మొదలుపెట్టినప్పుడు, వాటిని ఖచ్చితంగా చేయవలసిన బాధ్యతను స్వీకరించండి. ఆ కొత్త బాధ్యత మీ యొక్క గుర్తింపుగా ఉంటుంటుంది.

• కొత్త పనిలో మీకు లభించే అనుభవాలను, మీరు ఎదుర్కొనే సమస్యలను గురించి స్నేహితులతో చర్చించండి. ఎవరితోనైనా ఆ యా విషయాలను గురించి చర్చిస్తున్నప్పుడు మీ యొక్క మానసిక భారం తగ్గుతుంది. వారు చెబుతుండే సలహాలు, మార్గనిర్దేశకాలు మీకు నూతన పరిష్కారాలను సూచిస్తుంటాయి.

• పాత ఉద్యోగంలో, పాత పరిశ్రమ లేక వ్యాపారంలో ఉన్నతి లభించకుండా పోయినందుకు మీ యొక్క కొన్ని అలవాట్లు ప్రధాన కారణంగా ఉండొచ్చు. వాటిని మార్చుకునేందుకు ఇదే మంచి అవకాశం. ఏ యే విషయాలు మీ పురోగతికి అడ్డంకులుగా ఉన్నాయనే విషయాన్ని పరిశీలించండి. వాటిని వదిలేయండి. కొత్త పనికి తగిన విధంగా మీ పద్ధతులను మార్చుకోండి.

• మనమే రంగంలోకి దిగి కార్యనిర్వహణ చేయడం ఒక విధం. ఏదో ఒకటి జరిగిన పిదప, దాని ఫలితాలకు తగినవిధంగా కార్యనిర్వహణ చేయడం రెండవ విధం. రెండవవిధంగా చేసినట్లయితే, మనం కొత్తగా దేనినీ ప్రారంభించేందుకు కుదరదు. ఎవరో చేస్తోన్న పనులకు తగిన ప్రతిస్పందనతో పనులను చేస్తూవుండటమే. ఆవిధంగా చేయవద్దు. అన్ని సమస్యలను దాటుకుని ఏదో ఒకదానిని కొత్తగా చేయండి. అది మీ మనస్సును ఉత్సాహపరుస్తుంటుంది.

• మనం దేనిపై శ్రద్ధ వహిస్తున్నామో, అదే మన మనస్సును ఆక్రమిస్తుంటుంది. సమస్యలపైనే దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లయితే, ఆ సమస్యలే మన మనస్సులో పెద్దవిగా మారిపోతుంటాయి. సమస్యలను మరచిపోయి, పురోభివృద్ధివైపే మీ యొక్క దృష్టిని కేంద్రీకరించండి. అన్ని సమస్యలకు తగిన పరిష్కారాలు కంటికి కనబడుతుంటాయి. వాటిని అమలుపరిచి విజయపథంవైపుకు దూసుకెళ్ళవచ్చు.

• మీ గురించి మీ మనస్సులో ఏవిధంగా భావిస్తున్నారో, మీకు మీరు ఏమని చెప్పుకుంటున్నారో, వాటి వ్యక్తీకరణలుగానే మీ యొక్క పనులు ఉంటుంటాయి. 'నావల్ల కుదురుదుతుందా?' అనే సందేహాస్పదమైన ప్రశ్న మీ మనస్సులో తలెత్తకూడదు. 'నేను ఈ పనిని ఖచ్చితంగా చేసి, ముగిస్తాను' అని చెప్పుకుంటూ ఏ పనినైనా ప్రారంభించినట్లయితే, ఆ నూతన పయనంలో విజయపరంపరలు లభిస్తాయి. •

ఐన్‌స్టీన్‌కు చిన్నతనములోనే విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతుండేవి. లియోనార్డో డావిన్సీ తన చిన్న వయస్సులో తన మనస్సులో తలెత్తిన ఊహలను అద్భుతమైన చిత్రాలుగా చిత్రీకరించాడు. అవి తదనంతరకాలంలో పలు నూతన ఆవిష్కరణలకు కారణమయ్యాయి. మొజార్ట్‌లోనున్న సంగీత మేధావి, చిన్న వయస్సులోనే తెలిసింది. బాల్యప్రాయంలోనే రకరకాల అక్షరాలను రూపొందించాడు స్టీవ్‌జాబ్స్. ఇవాళ గణిని యంత్రంలో ఉపయోగిస్తోన్న పలువిధాలైన అక్షరాలకు ఆయన ఊహలే పునాది.

ఈవిధంగా పలు ఉదాహరణలను చెప్పవచ్చు. తమకు ఏ విషయములో ప్రతిభ, ఆసక్తి ఉన్నది, ఏ రంగంలో తమ జీవితాన్ని ప్రారంభించాలనే విషయాన్ని పలువురు బాల్యప్రాయంలోనే ఊహించుకుంటుంటారు. పెద్దయిన తదనంతరం ఆ విషయాన్ని గ్రహిస్తుండే కొందరు, తమ బాల్యప్రాయపు జ్ఞాపకాల ద్వారానే ఆ విషయాన్ని కనిపెడుతుంటారు.

మీలోనున్న చిన్నారిని అనుసరించినట్లయితే, మీకోసం వేచియున్న జీవితపు నిధిని చేరుకోవచ్చు. దానిని చిన్నారి మనోభావంతో చేయాలి. పిల్లలు చేస్తుండే పలు విషయాలను పెద్దలు చేయలేరు. పిల్లలు ఒకరోజులో సుమారు 300 సార్లు నవ్వుతుంటారని ఒక సర్వేక్షణ సారాంశం. పెద్దలు 30 సార్లు నవ్వడమనేదే పెద్ద విషయం. కారణం, కుటుంబ బాధ్యతలు, పనికి సంబంధించిన బాధ్యతలు కలిగించే ఒత్తిడి, ఆందోళన, భయము, విసుగు, విరక్తి భావనలు ఏర్పరుస్తుండే మానసిక ఒత్తిడి వలనవారు విభిన్నంగా ఆలోచించేందుకు కుదరడం లేదు.

అయితే, పెరిగినవారిలో కొన్ని కొన్ని మంచి విషయాలున్నాయి. బాల్యప్రాయంలో లేని అనుభవసారం, తెలివితేటలు, ఆలోచనలు ఇప్పుడు వృద్ధి చెందివుంటాయి. ఒక పనిని చేయడంలో ఎదురవుతుండే సాధకబాధకాలను అంచనా వేయవచ్చు. పిల్లలకు సంబంధించిన ఉత్సాహంతో, పెద్దలకు సంబంధించిన అనుభవసారంతో ఒక పనిని ప్రారంభించినట్లయితే, అందులో జయించడమనేది సులభం. అందుకు తగిన కొన్ని మార్గాలు :

- ప్రశ్నలను సంధించండి. పిల్లలు ఆసక్తితో ప్రశ్నిస్తుంటారు. పెద్దలు ఆవిధంగా ప్రశ్నించడం లేదు. 'బాపట్లలో పుట్టాను. హైదరాబాదుకు వచ్చి 15 సంవత్సరాలు గడిచిపోయాయి'అని ఒకరు చెప్పినట్లయితే, అది విన్న పెద్దలు 'అలాగా?'అని ముగించివేస్తుంటారు. పిల్లలు మాత్రం 'హైదరాబాదుకు ఎందుకు వచ్చారు?'అంటూ ప్రశ్నల పరంపరను ప్రారంభిస్తుంటారు. పిల్లలు నేర్చుకోవడానికి, వారి కల్పనాశక్తికి ప్రశ్నలే ఆధారం. 'ఒక దీవిలోనున్న జంతువుల లాగ

చిన్నారిలాగ ఆరంభించుదాం!

ఇంకొక దీవిలో ఎందుకు లేవు?'అనే ప్రశ్నే చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతానికి మూలాధారము. 'యురేనియం ఎందుకు ప్రకాశిస్తోంది?'అనే ప్రశ్న ద్వారానే మేరీక్యూరీ రేడియో ధార్మికతను కనిపెట్టింది. ప్రశ్నలే దారులను తెరుస్తుంటాయి, అవకాశాలను అందిస్తుంటాయి.

- ఎట్టి పరిస్థితులలో ఆసక్తిని వదిలేయకూడదు. తుఫాను సమయంలో గాలిపటాన్ని ఎగురవేసిన బెంజిమన్ ఫ్రాంక్లిన్, దానిని పరిశీలించిన పిదప విద్యుత్‌ను కనిపెట్టాడు. పైనుంచి క్రిందికి విసిరేసిన ఒక లోహపు బంతి, ఒక పక్షి ఈక ఎంతటి కాలవ్యవధి తేడాతో నేలను చేరుకుంటాయనే ఆసక్తితో పరిశీలించిన గెలీలియో, భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఎప్పుడైనా సరే, ఆసక్తే నూతన దిశలలో అవకాశాలను వెదికి అందిస్తుంటుంది.

- ఎట్టి పరిస్థితులలో కలలను, నమ్మకాన్ని కోల్పోవద్దు. 'ఇది సాధ్యమా?'అనే చిన్న సందేహం కూడ మీ యొక్క నమ్మకాన్ని బలహీనపరుస్తుంటుంది. విద్యుత్తు, రేడియో, ఎక్స్‌రే పరికరం, రైలు యంత్రం అంటూ అప్పటివరకు ఈ ప్రపంచంలో లేని పరికరాలను ప్రప్రథమంగా కనిపెట్టినవారు 'ఇది సాధ్యమా?'అని భావించినట్లయితే, ఏదీ మనకు లభించివుండదు. తమ కలలను వారు విశ్వసించారు. అలాగే మీ యొక్క కలలను మీరు నమ్మండి.

- సందిగ్ధత నుండి బయటపడండి. ఒక చిన్నారికి పేపరును, రంగు పెన్సిళ్లను అందించి, బొమ్మలను గీయమని అడిగితే, ఆసక్తితో బొమ్మలను చిత్రీకరించడం జరుగుతుంటుంది. 'మనకు బొమ్మను గీయడం తెలుసా? అందుకు తగిన శిక్షణ పొందేమా? మనం చక్కగా చిత్రీకరించగలమా? మనం గీసిన బొమ్మను చూసి ఎవరైనా ఎగతాళి చేస్తారా?' అంటూ పిల్లలు ఆలోచించరు. అయితే పెద్దలకు లేని పోని సందేహాలు తలెత్తుతుంటాయి. తమకు చక్కగా తెలిసిన ఒక పనిని అన్యమనస్కంగా చేస్తుంటారు. తత్ఫలితంగా ఆ యా పనులను చక్కగా చేయలేరు. అదే విజయానికి అడ్డుపడుతుంటుంది. కాబట్టి అలాంటి పరిస్థితుల నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడాలి.

- అన్ని విషయాలలో ఎదురుచూపు వద్దు. పిల్లలు ఆడుకుంటున్నప్పుడో, ఏదో ఒకటి చేస్తున్నప్పుడో, దీనివలన మనకేమి ఫలితం అంటూ ఆలోచించడం లేదు. కొన్ని కొన్ని పరిస్థితులలో పెద్దలు కూడ ఆవిధంగానే ఉండాలి. కుటుంబసభ్యులు లేక పిల్లలతో ఏదో ఒక ఆటను ఆడుకోవచ్చు. స్వచ్ఛంద సేవా సంఘాలలో లేక స్థానిక సంఘాలలో చేరి సేవలను చేయవచ్చు. కొత్తగా దేనినైనా నేర్చుకునేందుకు ప్రయత్నించవచ్చు. ఎప్పుడూ చేస్తుండే పనులను దాటుకుని ఈవిధంగా సేవలను చేస్తున్నప్పుడు మనస్సు సంతోషభరితమై పోతుంటుంది. కొత్త కొత్త ఆలోచనలు రేకెత్తుతుంటాయి.

- మంచి స్నేహితులను పొందడం ముఖ్యాతిముఖ్యం. ఒకే విధమైన భావనలు ఉన్న స్నేహితులతో కలసిపోతున్నప్పుడు, వారి సాయంతో మనం మంచి పనులను చేసేందుకు కుదురుతుంది. ఇద్దరు, ముగ్గురు స్నేహితులు కలసిపోయి ప్రారంభించినదే ఇన్ఫోసిస్, యాపిల్, ట్విట్టర్ వంటి పెద్ద సంస్థలు. మంచి స్నేహితులు మీకూ - వారికి తగిన విజయపథాన్ని రూపొందిస్తుంటారు. ఆ విజయపథంలో వెనక్కి తగ్గడమనేదే ఉండదు.

- సామాజిక అనుబంధం ముఖ్యం. పిల్లలు ఎక్కడికి వెళ్ళినప్పటికీ అక్కడున్న పిల్లలతో వెనువెంటనే కలగలసిపోతుంటారు. అదేవిధంగా అందరితో కలసిపోయేందుకు ప్రయత్నించండి. ముఖ్యముగా మీ రంగములో ఎక్కువ స్నేహబంధాలను పెంచుకోవాలి. ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ ఏదైనప్పటికీ, అందులో ఇతరుల తోడ్పాటు ఉండాలి. అవసరమయ్యే సమయంలో అందరి దగ్గర సాయాన్ని పొందేందుకు తగినవిధముగా మీ స్నేహబంధాలను పెంపొందించుకోండి.

●

పాఠకుల స్పందన!

క్రికెట్ వీరుడు ధోనీతో ప్రారంభించి, చెట్లను పెంచే వరకు పలు ఉదాహరణలతో ఆసక్తిని పెంచేవిధముగా ఉపయుక్తమైన వ్యాసాలతో అందించిన 'తేటతెలుపు' డిసెంబర్, 2025 సంచిక మాబోటి పాఠకులకు మార్గదర్శి! హృదయపూర్వక అభినందనలు.

– పిన్నిబోయిన భాగ్యలక్ష్మి, గుంటూరు.

'ఆసక్తి' ప్రత్యేకసంచికఅద్భుతం. 'ఒక్కొక్కరికిఒక్కొక్క విషయంలో ప్రతిభ ఉంటుంది. ఆసక్తి ఉంటుంది. వారి యొక్క ఆసక్తిని కనిపెట్టి, ఆ విషయంలో వారు కార్యనిర్వహణ చేసేవిధంగా ప్రోత్సహించాలి'అనే విషయాన్ని అవగతం చేసిన విలువైన పత్రిక 'తేటతెలుపు.'

– కె.వి. రమణమూర్తి, హైదరాబాద్.

'తేటతెలుపు' డిసెంబర్, 2025 ప్రత్యేక సంచికను ఆసక్తితో చదివాను. 'మీ మనస్సులో ఉన్నదా ఆసక్తి?', 'ఆసక్తి వలన సంతోషానందాలు లభిస్తుంటాయి!', 'ఆసక్తే పునాది!' అంటూ అందించిన ఒక్కొక్క వ్యాసం సూపర్. ముఖ్యంగా రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకులు శ్రీ కె. ఆర్. నాగరాజన్ గారు, తమ సంపాదకీయంలో 'ఆసక్తి అనేది అద్భుతమైన మంత్రపు తాళం. అది ఎన్నెన్నో బిగుసుకుపోయిన తలుపులను సులభముగా తెరిచేందుకు చక్కగా సాయపడుతుంటుంది'అంటూ అద్భుతంగా వివరించి చెప్పారు.

– బండి నాగేశ్వరరావు, రాజమండ్రి.

నూతన ఆరంభం

- ఒక్కొక్క కొత్తరోజు, మీ జీవితం అనే డైరీలో వ్రాయబడని పుట. విజయం యొక్క రహస్యం ఏమిటంటే, ఆ పుటలో మీవల్ల కుదిరినంత స్థాయికి అత్యుత్తమ జీవిత కథను వ్రాయడమే!
- ఒక్కొక్క క్షణం ఒక మహత్తరమైన ఆరంభాన్ని రూపొందించేందుకైన సమయమే.
- మీరు, జీవితంలో ఏవిధంగా మారాలని ఆశిస్తున్నారు. దానిని సాధించేందుకు ఇప్పుడు ఆలస్యమేమీ జరుగలేదు. మీ జీవితం గురించి మీరు గర్వాతిశయంగా భావించాలి. అలాంటి జీవితాన్ని అందుకోగల శక్తి మీలో ఉంది.
- మీ జ్ఞాపకాలను మీనుంచి ఎవ్వరూ అపహరించేందుకు కుదరదు. ఒక్కొక్కరోజూ ఒక నూతన ఆరంభమే! ఆ రోజులలో మంచి ఆలోచనలను ఆలోచించండి.
- నమ్మకంతో మొదటి అడుగును వేయండి. మొత్తం దారి మీ కళ్ళకు తెలియకపోవచ్చు. కానీ, మొదటి అడుగు వేయకుండా ఆ దారిని దాటుకుని వెళ్ళడమనేది సాధ్యం కాదు.
- గతకాలంలోకి వెళ్లి మరలా ప్రారంభం నుంచి జీవితాన్ని ఆరంభించేందుకు కుదరదు. అయితే, ఈ క్షణం నుంచే ఆరంభించినప్పటికీ ఇకపై మనం అత్యుత్తమమైన జీవితాన్ని జీవించేందుకు కుదురుతుంటుంది.
- అపజయం అనేది చాలా చాకచక్యంగా తెలివితేటలతో మరొక సారి పనిని ప్రారంభించి, సరిగ్గా చేసేందుకు తగిన అవకాశం.

- విజయపథంవైపుకు వెళ్తున్నప్పుడు పలువురు రెండు తప్పులను చేస్తుంటారు. ఒకటి, ప్రారంభించకుండా ఉండిపోతుండటం. రెండు, పూర్తి పయనాన్ని చేయకుండా మధ్యలో వదిలేయడం.
- అపజయానికి సంబంధించిన వ్యథాభరితమైన ముగింపు ఏర్పడుతోందా? 'కొత్త ఆరంభం ఈవిధముగా మారువేషంలో వచ్చింది'అని భావించండి. దానిని వేడుక చేసుకోండి.
- ఏ ఒక్క నదీ, తన యొక్క ప్రారంభానికి తిరిగి వెళ్ళడం లేదు. కానీ, అన్ని నదులకు ఒక ప్రారంభం ఉంటుంది.
- ఒక్కొక్కరోజుకు చెందిన ఉషోదయం, నమ్మకాలతో నిండిన ఒక కొత్తరోజును మీకు అందిస్తోంది. ఆరోజు కొత్తగా దేనినైనా ప్రారంభించే మానసికతృప్తితో సిద్ధంగా ఉండండి.
- గొప్ప సాధకులు కూడ ఏదో ఒక కాలములో తమకు చెందిన రంగములో ప్రారంభ దశ నుంచి పురోగమించిన సాధారణ వ్యక్తులే. కాబట్టి దేనినైనా ప్రారంభించేందుకు ఏ మాత్రం వెనక్కి తగ్గవద్దు.
- 'ఇది కూడ ఇంకొక రోజు' అనే మానసికతృప్తితో ఏ రోజును భావించవద్దు. ఒక్కొక్కరోజు ఒక కొత్త ప్రారంభానికి తగిన అవకాశాన్ని ఇస్తుంటుంది.
- అన్ని రోజులు ఒకేవిధముగా కదలిపోతున్నట్లయితే, మీరు జీవించేది అత్యుత్తమమైన జీవితం కాదు. కొత్తగా దేనినైనా మొదలుపెట్టి కార్యనిర్వహణ చేయండి.
- జరిగిపోయిన విషయాలనే తలుచుకుంటూ ఉన్నట్లయితే, మీరు భూతకాలములో జీవించినట్లు అర్థం. దానిని దూరముగా విసిరి వేసి భవిష్యత్తు కాలాన్ని గురించి ఆలోచించినట్లయితే, ఒక కొత్త ఆరంభం లభిస్తుంటుంది.
- అన్ని సమస్యను, అపజయాలను మరచిపోయి, కొత్తగా ఒక పనిని ప్రారంభదశ నుంచి పురోగమించిన వ్యక్తులే. కాబట్టి దేనినైనా ప్రారంభించేందుకు వెనక్కి తగ్గవద్దు.

సూక్తులు!

- గాలి వీచే దిశలో ఏవేవో పనులను చేసి చూసిన పిదప, తమ యొక్క నిజమైన ప్రతిభను అవగతం చేసుకున్నవారు పలువురు ఉన్నారు. ఎటువంటి పరిస్థితులలోనైనా దేనినీ చేయకుండా ఉండిపోవద్దు.
- 'అంతే, అంతా ముగిసిపోయింది. ఇకమీదట నాకు ఎటువంటి అవకాశం రాదు'అంటూ వ్యథాభరితులైపోతున్నప్పుడు, ఏదో ఒక వెలుగు మీకు కనబడుతుంటుంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆ దిశలో పయనించండి. అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు కుదురుతుంది.
- అనుకున్నవిధంగా ఒక పని జరుగనప్పుడు విధిపైన నిందారోపణ చేయవద్దు. మీ యొక్క ప్రయత్నమే ఎటువంటి అడ్డంకినైనా ఒక కొత్త విజయపథంగా మార్చివేస్తుంటుంది.
- అందరినీ మన్నించడం, అన్నివిషయాలను మరచిపోవడం, మీరు కొత్తగా దేనినైనా ప్రారంభించేందుకు ఇంకొక అవకాశాన్ని అందిస్తుంటుంది.
- నిన్నటి తప్పులను తలుచుకోవద్దు. కొత్తగా ప్రారంభించడానికి ఈరోజు అత్యుత్తమైనదిగా భావించండి. రేపటికి ఒక అత్యుత్తమమైన కాలం ఎదురవుతుంటుంది.
- మీ యొక్క గడిచిన జీవితం ఎంతటి దారుణంగా ఉన్నప్పటికీ, ఈరోజు ఆత్మవిశ్వాసంతో కార్యనిర్వహణను ఆరంభించినట్లయితే, రేపు మీకు మంచి తరుణం ఎదురవుతుంటుంది. ఆ శుభతరుణాన్ని వదిలేసుకోరాదు.

- జీవితంలో ఎదురవుతోన్న సవాళ్ళు సుడిగాలిలాగ మీ చుట్టూ తిరుగాడుతున్నట్లయితే, వాటిని ఎదిరించి పోరాడవద్దు. ఆ సుడిగాలి దిశలోనే ఓ కొత్త పయనాన్ని ప్రారంభించండి.
- ఒక్కొక్క కొత్త రోజు ఆ దేవుడు అనుగ్రహిస్తోన్న వరం. ఆ రోజులో కొత్తగా దేనిని చేసినప్పటికీ, మీ యొక్క జీవితము అందంగా మారిపోతుంటుంది.
- 'సరైన సందర్భం కోసం చూద్దాం' అనుకుంటూ వేచియుండవద్దు. మీరు ఒక పనిని చేయడాన్ని మొదలుపెడితేనే, మీకు తగిన సందర్భము దానంతటకు అదే వస్తుంటుంది.
- నూతన ప్రయత్నాలను చేసేందుకు ఏ మాత్రం వెనక్కి తగ్గవద్దు.
- ఏ ఒక్కచోట స్తబ్దంగా నిలిచిపోకుండా, ఏదో ఒక దిశలో కొత్త పయనాన్ని మొదలుపెట్టండి. పయనం ముగింపులో ఒక కొత్త మార్గం మీకు కనబడుతుంటుంది.
- నిన్నటి మన పయనంలో మనం కోరుకున్న ఉన్నతిని అందుకోలేకపోయివుండవచ్చు. అయితే, ఈరోజు మరలా ప్రయత్నించినట్లయితే, ఆ ఉన్నతిని మనం చేరుకోవచ్చు. కాబట్టి ప్రయత్నలోపం ఉండకూడదు.
- మనకు ఎన్నో రోజులు, వారాలు, మాసాలు, సంవత్సరాలు వరుసగా అందించబడుతున్నాయి. మనం పలు విషయాలను వినూత్నంగా ఆరంభించేందుకే అవి అందించబడుతున్నాయనేది నిజం.
- మనం ఉత్సాహంతో ఉన్నంతవరకు, దేనినైనా కొత్తగా ప్రారంభించి చేసేందుకు ఎటువంటి అడ్డంకులు మనకు ఎదురుపడవు. ఆ ఉత్సాహం మనలను చురుకుదనంలో ముందుకు నడిపిస్తూ విజయాన్ని అందిస్తుంటుంది.

ప్రశ్నలతో జీవితాన్ని ప్రారంభించవచ్చు!

ఒక గ్రామానికి చెందిన ఆశ్రమంలోనున్న సన్యాసి, అత్యంత శక్తిమంతుడనే విషయాన్ని చెవులారా వినిన ఒక యాత్రీకుడు, ఆ సన్యాసిని కలుసుకునేందుకు వచ్చాడు. ఆశ్రమంలో ఆ సన్యాసిని చూసిన యాత్రీకుడు ఆశ్చర్యంలో మునిగిపోయాడు. ఒక చిన్న గుడిసె. అందులో సదరు సన్యాసి నేలపై కూర్చున్ని వున్నాడు. ప్రక్కనే ఒక దీపం, చేతిలో ఒక పుస్తకం, వేరే ఏమీ లేవు.

ఆ యాత్రీకుడు ''మీ వస్తువులు ఎక్కడ?''అని సదరు సన్యాసిని ప్రశ్నించాడు. వెంటనే ఆ సన్యాసి కూడ ''మీ వస్తువులు ఎక్కడ?'' అంటూ అదే ప్రశ్నను సంధించాడు. అందుకు సదరు యాత్రీకుడు, ''నేనొక యాత్రీకుడిని. నాకెందుకు వస్తువులు?''అంటూ ప్రశ్నించాడు. అందుకు ఆ సన్యాసి నవ్వుతూ, ''నేనూ ఒక యాత్రీకుడినే. ఈ ప్రపంచాన్ని చూసేందుకు వచ్చాను. ఈ నిజాన్ని గ్రహించినప్పుడే, నా జీవితం కొత్తగా ప్రారంభమయ్యింది''అంటూ జవాబిచ్చాడు.

సరైన ప్రశ్నలను అడగడం ద్వారా మీ జీవితం కొత్తగా ప్రారంభమవుతుంటుంది. జీవితానికి సంబంధించి ఒక కొత్త అర్థాన్ని వెదికేందుకు, ఆ కొత్త పయనాన్ని గురించి స్పష్టతను పొందేందుకు ఈ క్రింది ప్రశ్నలు సాయపడుతుంటాయి :

- ఈ నూతన ప్రారంభానికి మానసికముగా నేను సిద్ధముగా ఉన్నానా? ప్రస్తుతం నా యొక్క మానసికస్థితి నా జీవితాన్ని బాధింపుకు గురిచేయకుండా ఉంటుందా?
- నా గురించి నేను తలుచుకుంటూ గొప్పగా భావించే విషయాలు ఏమిటి? నాలోని మార్చుకోవలసిన లక్షణాలు అంటూ నేను భావిస్తోన్న విషయాలు ఏమిటి?
- జీవితంలో 'ఇది చాలు'అని తృప్తి చెందకుండా, ఎప్పుడైనా నేను రిస్క్ తీసుకున్నానా? ఇప్పుడైనా రిస్క్ తీసుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నానా?
- ఇకమీదట కూడ నేను ఈవిధంగానే జీవిస్తే ఏమవుతుంది? ఇతరులతో కొత్తగా కలసిపోతూ జీవితాన్ని కొనసాగించినట్లయితే ఏమేమి మంచి ఫలితాలు లభించవచ్చు?
- ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ ప్రస్తుతం నేను చేస్తోన్నది ఏదైనప్పటికీ, అది నాకు ఏమి అందించింది? దీని నుంచి మారినట్లయితే, నాకు ఏమి లభించవచ్చు?
- దేనిని నా యొక్క బలం అంటూ నేను విశ్వసిస్తున్నాను? అది నా పనులలో తగినవిధంగా ఉపయోగపడుతోందా?
- ప్రస్తుతం నేను జీవిస్తోన్న నా జీవితం ఏవిధంగా ఉన్నది? అందులో ఏ యే విషయాలు నాకు నచ్చడం లేదు? ఆ యా విషయాలను మార్చేయాలని ఆశిస్తున్నానా?
- నా జీవితంలో ఏ యే విషయాలు నా అదుపులో ఉన్నాయి? ఏ యే విషయాలను నేను మార్చేందుకు కుదరదు?
- ఎన్ని విషయాలను నేను మార్చుకోవాలి? వాటిలో ఏ యే విషయాలు కఠినమైనవి?
- ఒకవేళ జీవితం యొక్క చరమాంకంలో ఉన్నట్లుగా భావించుకున్నట్లయితే, ఇప్పుడు నేను చేస్తోన్న పనిని చేయగలనా? దానిని మార్చేసుకోవాలని భావిస్తానా?
- నా సమయాన్ని, డబ్బులను, నా అభివృద్ధికోసం తగినవిధముగా పెట్టుబడి పెడుతున్నానా?
- జీవితంలో ఏ యే విషయాలకు నేను ప్రాధాన్యతను కల్పిస్తున్నాను? నా శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ఆర్థిక స్థితి అత్యంత ముఖ్యమని భావిస్తున్నానా?

ఈ ప్రశ్నలకు సరైన సమాధానాలను వెదకండి. మీ జీవితం అత్యుత్తమంగా మారిపోతుంటుంది. జీవితంలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటుంటారు. ●

మళ్ళీ ఒక ప్రారంభం!

వర్షాకాలం ముగిసి, చలికాలం ముగిసిన పిదప ఎండాకాలం మొదలవుతుంది. ఋతువులు మారుతూనేవుంటాయి. మన జీవితం కూడ ఆవిధంగా మారుతూనేవుంటుంది. అందువల్లనే మనుషులు అప్పుడప్పుడు కొత్త కొత్త ప్రారంభాలను చూస్తుంటారు.

కొంతమందికి సంతోషకరమైన సందర్భాలలో నూతన ప్రారంభాలు లభిస్తుంటాయి. వివాహ మహోత్సవం, గృహప్రవేశం, కొత్తగా ఉద్యోగంలో చేరడం, పదోన్నతి, పరిశ్రమను లేక వ్యాపారాన్ని విస్తరింపజేయడం అంటూ సదరు కొత్త ఆరంభం ఉంటుంటుంది. కొంతమందికి క్లిష్టమైన పరిస్థితులే నూతన ఆరంభాలకు కారణకర్తలుగా ఉంటుంటాయి. వ్యాపారం లేక పరిశ్రమలో నష్టం, ఉద్యోగాన్ని కోల్పోవడం, ఏమాత్రం పరిచయంలేని ఓ కొత్త ప్రదేశంలో ఉద్యోగ విధులను నిర్వహించవలసిన పరిస్థితి. విడాకులు, పదవీ విరమణ అంటూ జీవితంలో ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూ తడబడుతుంటారు.

మార్పు ఒక్కటే మారనిది. అనుభవాలను పొందేకొలదీ, మనం గతంలో కంటే నైపుణ్యతను పెంచుకోవాలి. అందుకు నూతన ఆరంభాలు సాయపడుతుంటాయి. సంతోషంగానో, విచారంతోనో, ఎటువంటి పరిస్థితులలోనైనా కొత్తగా ఒక పనిని ప్రారంభించినప్పుడు, కొన్ని కొన్ని విషయాలను గురించి ఆలోచిస్తూ ఉండాలి. మీరు దేనిని కోల్పోయినప్పటికీ, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలన్నీ మీతో పాటే ఉంటుంటాయి. అనుభవాలు సాయపడుతుంటాయి. జీవితంలో పొందిన స్నేహబంధాలు, బంధురికాలు తోడుగా ఉంటుంటాయి.

కొత్త ప్రారంభంలో మీరు చేయాల్సిన ఏడు విషయాలు :

- మీ జీవితం ప్రస్తుతం ఏ దశలో ఉన్నదనే విషయాన్ని మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. ఇక్కడ్నుంచి నేను ఎక్కడకు చేరుకోవాలనుకుంటున్నాను? ఈ సమయంలో నూతన ప్రారంభము సాధ్యమా, దానిని ఏవిధంగా చేయబోతున్నాననే దానికి జవాబును వెదకండి. ఆ పరిస్థితులను పరిశీలించండి.
- మన భావనలు కాలగమనంలో మారుతూనేవుంటాయి. పాఠశాలప్రాయంలో గొప్పగా భావించిన ఒక విషయం ప్రస్తుతం ఏమంత గొప్పగా అనిపించకపోవచ్చు. ఈవిధముగా మీ యొక్క వయస్సు, జీవనశైలి, పరిస్థితులను అనుసరించి అన్నీ మారిపోతుంటాయి. ప్రస్తుతం మీరు దేనిని గొప్పగా భావిస్తున్నారు, ఎలాంటి ముఖ్యమైన విషయాలను అలక్ష్యం చేస్తున్నారు, దేనిని సాధించాలనుకుంటున్నారనే విషయాన్ని పరిశీలించండి, మారేందుకు ప్రయత్నించండి.
- కొత్త జీవితంలో మీ లక్ష్యం ఏమిటనే విషయాన్ని అంచనా వేయండి. దానిని చిన్న చిన్న భాగాలుగా విభజించుకోండి. ఒక్కొక్కటి సాధించేందుకు తగిన కృషిని ప్రారంభించండి.
- ఇంతకాలంపాటు ఉన్నట్లుగానే వుంటూ కొత్తగా ఏ ఒక్కదానిని ప్రారంభించేందుకు కుదరదు. మీలో పలు మార్పులు ఏర్పడుతుండాలి. ధైర్యంతో అన్ని ఒత్తిళ్ళను అధిగమించి, పూర్తిగా మారేందుకు ప్రయత్నించండి.
- సందిగ్ధతతో స్తబ్దంగా ఉండిపోకుండా కార్యనిర్వహణలోకి దిగండి. అలాగే ఊరకనే ఆలోచిస్తూ కూర్చుంటే ఎటువంటి మార్పు అనేది ఉండదు.
- స్నేహితులు, బంధువులు, ఉద్యోగంలో సీనియర్ అంటూ ఏవరో ఒకమార్గదర్శకుడినికనిపెట్టండి. రహదారిప్రక్కనున్న మైలురాయిలాగ తను, మీకు మార్గనిర్దేశము చేస్తుంటాడు. తన అనుభవం మీకు సాయపడుతుంటుంది.
- జీవన పయనం ఎత్తుపల్లాలతో కూడుకున్నదే. ఆటంకాలు ఎదురైనప్పుడు ఆందోళన చెందకూడదు. పురోగమించినప్పుడు ఆర్భాటంగా వేడుకలు చేయరాదు. గత నెలకంటే ఏదైనా పురోగతిని సాధించామా? లేదా? అనే విషయాన్ని అప్పుడప్పుడు పరిశీలిస్తూ ఉండాలి.

జీవితం మారిపోతుంది!

మీరు ఒక పనిని కొత్తగా ప్రారంభిస్తున్నప్పుడు, మీ యొక్క జీవితమే మారిపోతుంటుంది.

అందుకు ఏమేమి చేయాలి?

- చేయాలనుకునే ఏ పనినైనా ధైర్యంతో చేయండి. ఇప్పటి వరకు మీరు విజయాన్ని అందుకోకుండా అడ్డుపడుతున్నది మీ మనస్సులోనున్న భయమే. ఎటువంటి సవాలునైనా ధైర్యముతో ఎదురొడ్డి నిలిచినప్పుడు ఖచ్చితంగా విజయం లభిస్తుంది.
- ఎప్పుడూ ఒకేవిధంగా ఆలోచిస్తుండే వైనం, మీలో ఎటువంటి మార్పును ఏర్పరచదు. కాబట్టి మీ యొక్క ఆలోచనావిధానం స్పష్టతతో, వినూత్నంగా ఉండాలి.
- మీరు ప్రతిరోజూ చేస్తుండే పనులే మీ యొక్క జీవనశైలిని తీర్మానిస్తుంటాయి. దీర్ఘదృష్టితో సరైన పనులను చేసినట్లయితే, మీలో ఆశావహమైన పద్ధతులు మొదలవుతుంటాయి.
- మీ యొక్క అలవాట్లు ఆశావహముగా ఉంటుండాలి. మాట్లాడుతుండే మాటల నుంచి ఎదుటివారికి చెబుతుండే జవాబుల వరకు అన్నీ ఉత్సాహం, ఆశావహ దృక్పథాల యొక్క కలబోతగా ఉండాలి.

ఏది ప్రారంభం?

జీవించడానికి, ఉండటానికి మధ్య వ్యత్యాసం ఉన్నది. చెఱసాల నుండి విడుదలైన ఖైదీ ''జైల్లో ఉన్నాను'అని చెబుతాడు. కానీ, ''జైల్లో జీవించాను''అని చెప్పడు. కారణం, తను ఆశపడుతూ చెఱసాలకు వెళ్ళలేదు. ఆశావహంగా ఒకరు జీవించడమే జీవితం. ఇతరులపై ఆధారపడకుండా, మనం కోరుకున్న విధంగా జీవించడమే అత్యుత్తమ జీవితం. మన జీవితంలో మనం దేనినైనా ఆరంభించి చేయవచ్చు.

పలువురు జీవితాన్ని జీవించడం లేదు. పాఠశాల ప్రాయంలో 'కళాశాలలో చేరితేనే జీవితం ప్రారంభమవుతుంది'అని భావిస్తుంటారు. కళాశాలలో చదువుతున్నప్పుడు 'చదువు ముగించి ఉద్యోగంలో చేరితేనే జీవితం వశమవుతుంది'అని నమ్ముతుంటారు. ఉద్యోగంలో చేరిన తరువాత 'పెళ్ళవగానే జీవితాన్ని ప్రారంభించుదాం'అని కలలు కంటుంటారు. పిల్లలు, సొంతిల్లు, పదోన్నతి, కారు అంటూ ఒక్కొక్క విషయంపై ఈ కలను మార్చుతూ వుంటారు. ఇటువంటి వ్యక్తులు జీవితాన్ని ప్రారంభించడమే లేదు. కొత్త ఆరంభాన్ని వెనక్కినెట్టి, వెనక్కినెట్టి, వృద్ధాప్య దశను చేరుకుంటుంటారు. ఈ క్షణంలో జీవించడాన్ని అలవాటు చేసుకున్నట్లయితే, నిరంతర సంతోషం లభిస్తుంటాయి.

వెలుగును వెదకండి!

జీవితంలో నూతన ఆరంభాన్ని వెదుకుతున్నప్పుడు, మీ యొక్క గత జీవితాన్ని మొత్తంగా మరచిపోవడానికో, దాచిపెట్టేందుకో కుదరదనే విషయం యదార్థం. ఆ యా అనుభవాలే మీ యొక్క వర్తమానకాలపు నిర్ణయాలను తీర్మానిస్తుంటాయి. వాతపడిన పిల్లి మరలా పొయ్యిపైనున్న పాలను త్రాగేందుకు భయపడుతుండేవిధంగా, గతంలో దారుణమైన అనుభవాలను అందించిన ఏ పనినైనా మరలా చేసేందుకు మీరు భయపడుతుంటారు.

అయితే రెండు విషయాలను ఎట్టి పరిస్థితులలో మరువరాదు. ఇప్పటి వరకు చేయని పనులను చేయండి. ఆశావహ దృక్పథంతో ఆ యా పనులను చేయండి. 'అన్నింటినీ సందేహించండి. మీ యొక్క వెలుగును మీరే వెదకండి'అంటూ గౌతమబుద్ధుడు చెప్పాడు. మీ జీవితాన్ని ఏవిధంగా మార్చుకోవాలనే విషయాన్ని వెదకండి. మీకు ఏది ముఖ్యమైనది, దేనిని మీరు చేయగలరు, మీ యొక్క పరిస్థితి ఎలాగ ఉన్నదనే విషయాలన్నింటినీ పరిశీలించి, దీనిని చేసేందుకు ప్రయత్నించండి. 'ఇంతకుమించి నేను ఏ ఒక్క పనిని చేయలేను'అనుకుంటూ మిమ్మల్ని మీరే ఏమాత్రం తక్కువగా అంచనా వేయవద్దు. మీరు తీసుకునే నిర్ణయాలు, మిమ్మల్ని విజయ శిఖరాలకు చేరవేస్తుంటాయి.

పోరాటంలో జయించండి!

మీలో ఒక బలవంతమైన మనిషి, ఒక బలహీనుడైన మనిషి ఉన్నారు. వీరిద్దరి మధ్య జరుగుతుండే నిరంతర పోరాటమే మీ యొక్క జీవితం. మీలోనున్న బలవంతుడైన మనిషివైపు మీరు నిలబడినప్పుడు, మీకు అత్యుత్తమమైన ఆరంభం లభిస్తుంటుంది.

మీ భవిష్యత్తుకు ఏది అవసరం, ఏది సుసాధ్యంగా చేసేందుకు కుదురుతుంది, దేనిపై మీ యొక్క దృష్టిని కేంద్రీకరించాలి అంటూ అన్ని విషయాలను గ్రహించండి. భోగిపండుగ రోజున పాతవస్తువులన్నింటినీ బయటకు విసిరివేయగా, వెలుగులను విరజిమ్ముతుండే ఇల్లులాగ ఉండండి. పాతనమ్మకాలు, గతకాలపు ఆలోచనలు అన్నింటినీ దూరంగా విసిరేసి, కొత్త ఆలోచనలను వెదికి పట్టుకోండి. కొత్త విషయాలను నేర్చుకుంటూ మీ యొక్క ప్రతిభాపాటవాలను అభివృద్ధి పరుచుకోండి.

మీ పనిలో ఒక ఇబ్బంది ఎదురుపడుతున్నప్పుడు, దానినొక సమస్యగా భావించవద్దు. దానినొక సవాలుగా భావించండి. దానిని దాటేందుకు తగిన పరిష్కారం వెనువెంటనే మీ కళ్ళముందు కనబడుతుంటుంది.

విజయం యొక్క రహస్యం!

''మీ యొక్క విజయరహస్యం ఏమిటి?''అని ఒక పారిశ్రామికవేత్తను అడిగారు. ''రెండే రెండు పదాలు''అని చెప్పిన సదరు పారిశ్రామికవేత్త, ఆ రెండు పదాలు ''సరైన నిర్ణయాలు''అని బదులిచ్చాడు. ''సరే, మీరు అటువంటి సరైన నిర్ణయాలను ఏవిధంగా తీసుకున్నారు?''అని ప్రశ్నించగా, ''దానికి తగిన సమాధానం ఒకే ఒక పదంతో చెప్పవచ్చు. అదే అనుభవం''అని చెప్పాడు. ఆ అనుభవాన్ని ఎక్కడ నుంచి పొందారని ఆయనను ప్రశ్నించగా, ''దానికీ రెండు పదాలలో జవాబును చెప్పవచ్చు''అని చెప్పిన సదరు పారిశ్రామికవేత్త ''తప్పుడు నిర్ణయాలు''అనేదే దానికి తగిన సమాధానమని చెప్పాడు.

మీరు దేనిని చేసేందుకు మొదలుపెట్టినప్పటికీ, రెండు విషయాలను గట్టిగా నమ్మండి. 1. ఎవరో ఒకరి వలన దీనిని చేసేందుకు కుదిరినప్పుడు, మనం ఎందుకు చేయలేము? 2. అది ఇప్పటివరకు ఏ ఒక్కరూ చేయని పనే అయినప్పటికీ, 'దీనిని చేసే ప్రథమ వ్యక్తిగా మనం ఎందుకు ఉండకూడదు?'అని భావించండి.

విజయానికి ఏవిధమైన అడ్డంకి లేదు. మీరు ఏదో ఒక పనిని ప్రారంభించినప్పుడు, పరిస్థితులు మిమ్మల్ని ఎక్కడికో తీసుకెళుతుంటాయి. 'కుదరదు'అని చెప్పేవిధంగా ఏ ఒక్క పని ఇక్కడ లేదు. కఠోరశ్రమ, సరైన అవకాశం కలిసేచోట, విజయం లభిస్తుంటుంది. కఠోరశ్రమ చేసినప్పటికీ, సరైన అవకాశం లభించలేదా? అటువంటి అవకాశాన్ని మీరే రూపొందించుకోవాలి తప్ప, వేరే మార్గం లేదు.

చివరి బెంచీ విద్యార్థి!

గౌతమ్, పాఠశాలకు అయిష్టముగా వెళుతుంటాడు. తనకు చదువు అంటేనే అయిష్టం. అన్ని పాఠాలకు సంబంధించిన పరీక్షలలో, తను 20 మార్కులను పొందడమనేదే పెద్ద విషయం. ఎప్పుడూ చివరి బెంచీలోనే కూర్చుంటుంటాడు. సాధ్యమైనంత వరకు అధ్యాపకుల కళ్ళల్లో పడకుండా కళ్ళు మూసుకుని ప్రశాంతంగా నిద్రపోతుంటాడు.

అక్కడ కూర్చున్న విద్యార్థులలో గౌతమ్ కంటే రెండింతలు అధికమైన లక్షణాలను కలిగినవారే అతని స్నేహితులు. వాళ్ళతో మాత్రమే మాట్లాడుతుంటాడు. తరగతిలోని విద్యార్థివిద్యార్థులు గౌతమ్‌ను చూస్తే చాలు, ప్రక్కకు తొలగిపోతుంటారు. తనతో మాట్లాడేందుకు వారికి ఎలాంటి విషయమూ లేదు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడ గౌతమ్‌ని చక్కదిద్దాలని ప్రయత్నించి ఓడిపోయారు.

త్రైమాసిక పరీక్షలు ముగిసి, తరగతి ఉపాధ్యాయుడు అందరికీ ర్యాంకు కార్డులను అందించవలసిన రోజు వచ్చేసింది. ఎప్పుడూ మంచి మార్కులను సాధిస్తుండే కొందరు విద్యార్థులు ఈ త్రైమాసిక పరీక్షలలో తక్కువ మార్కులను పొందడంతో కోపగించుకున్నాడు.

చివరగా గౌతమ్‌ను పిలిచిన ఆ ఉపాధ్యాయుడు, ''తను మన క్లాసులో తక్కువ మార్కులను పొందేడు. అన్ని పరీక్షలలో ఫెయిల్. ఇకమీదట మీరు కూడ సరిగ్గా చదువకపోయినట్లయితే, తనలాగానే మూర్ఖునిగా, సోమరిపోతుగా మారిపోతారు. ఆ తరువాత వీధివీధిలో తిరుగుతూ మండిపోయే ఎండలలో కూలి పనులను చేయవలసి వుంటుంది'' అని పెద్ద స్వరంతో చెప్పాడు. మరుక్షణమే తరగతిలోని విద్యార్థినీవిద్యార్థులందరూ గౌతమ్‌వైపు చూస్తూ బిగ్గరగా నవ్వారు.

ఇన్నిరోజులు, ఉపాధ్యాయులు, తనను పట్టించుకోకపోవడం ఏమంతగా బాధించలేదు. అయితే ఈ విధంగా అందరిముందు అవమానానికి గురవ్వడమనేది గౌతమ్‌కి కొత్త అనుభవం. తన బెంచీలో కూర్చున్న మరుక్షణమే అతను కన్నీటిపర్యంతమైపోయాడు.

'ఇంతటి దారుణమైన ఉదాహరణగా నేనున్నానా? అందరూ నాపైపు చూస్తూ నవ్వుతున్నారే? దీనిని మార్చేయాలంటే నేనేమి చేయాలి?' అని ఆలోచించాడు. అతను సోమరిపోతులాగ ఉంటుంటాడు తప్ప, చదువు విషయములో మొద్దు కాదు. ఆరోజు నుంచి ఇంటికి చేరుకోగానే చదవడాన్ని మొదలుపెట్టాడు. చదివిన పాఠాలను వ్రాసి చూసుకున్నాడు. మురికిపట్టిన అద్దాన్ని తుడవగానే, తళతళమని మెరిసినట్లుగా, అతని మనస్సులో ఇంకా బాగా చదవాలనే ఆసక్తి దీపంలాగ వెలుగులను విరజిమ్మింది. ఇంట్లో ఎన్నో గంటల పాటు చదువుతూ, వ్రాస్తూవుంటున్న అతడిని చూసిన తల్లిదండ్రులు ఆశ్చర్యంలో మునిగిపోయారు.

మరుసటినెల జరిపిన పరీక్షలలో గౌతమ్, అన్ని పరీక్షలలో మంచి మార్కులతో పాసయ్యాడు. తరగతి ఉపాధ్యాయునికి ఆశ్చర్యం. ఒక రోజు సైన్సు టీచర్ అడిగిన ప్రశ్నకు, మిగతా విద్యార్థినీవిద్యార్థులు జవాబు చెప్పలేకపోతున్నప్పుడు, గౌతమ్ లేచి నిలబడి సరైన సమాధానాన్ని చెప్పాడు. ''నువ్వు వచ్చి ముందు బెంచీలో కూర్చో'' అంటూ గౌతమ్‌ను ముందువరుసలో కూర్చోబెట్టిన తరగతి ఉపాధ్యాయుడు, అతడిని ప్రశంసించాడు. ఇతర విద్యార్థులు అతనితో మాట్లాడేందుకు పోటీలు పడ్డారు. విద్యార్థినులు అతని దగ్గరకు వచ్చి, తమ సందేహాలకు తగిన జవాబులను విన్నారు.

అర్ధసంవత్సర పరీక్షలలో గౌతమ్‌కే ప్రథమ ర్యాంకు. ''అందరూ గౌతమ్‌లాగ చక్కగా చదవాలి'' అని చెప్పిన తరగతి ఉపాధ్యాయుడు, అతని వైపు చూస్తూ, ''గౌతమ్, ఆరోజు నిన్ను అవమానించాను. నన్ను క్షమించు'' అని అడిగాడు.

బెదిరిపోయిన గౌతమ్, ''సార్, అలా చెప్పకండి. ఆరోజు మీరు ఆవిధంగా చెప్పినందువల్లనే, నాలో చదవాలనే పట్టుదల పెరిగింది. అందువల్లనే నేనిప్పుడు మొదటి ర్యాంకును పొందుగలుగుతున్నాను'' అంటూ బదులిచ్చాడు.

Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL

Inners for Winners
RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
Uplift
your spirit from
Within
Shreyas Iyer - Cricketer
SUKRA
SUPER FINE COTTON VESTS
ROMEX
SUPERIOR BANIANS
RISE-UP
PREMIUM BANIANS
ACOSTE
LUXURY INNERWEARS
Breeze
Eye Let Vests
WinStripe
STRIPED BANIANS
ARCHERY
GYM VEST
COMPACT
PREMIUM COTTON RIB VESTS
LITTLE STARS
KIDS INNERWEARS
Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 1st of every month.